Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 72 పేజీలు 8 వెల : 5 గురువారం 04 సెప్టెంబర్ 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక
ప్రకటనదారులకు విజ్ఞప్తి...

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/-

బ్లాక్ & వైట్ పేజీ
బ్యాక్ పేజీ : 20,000/-
ఇన్నర్ పేజీ : 20,000/-
ఫ్రంట్ పేజీ : 30,000/-

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



## సొంతంగా ఆదాయ వనరులపై దృష్టి

### స్థానిక సంస్థల బలోపేతానికిచర్యలు

### ఆదాయాల ఆధారంగా కేటగిరీలుగా విభజన

### 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులతో చంద్రబాబు

**అమరావతి:**స్థానిక సంస్థల బలోపేతానికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఆర్థిక సాయంతో పాటు- సొంత ఆదాయ వనరులు పెంచుకోవడం ద్వారా వేగంగా అభివృద్ధి సాధించడంపై అధికారులు దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. వెనకబడిన, తలసరి ఆదాయం తక్కువ ఉన్న స్థానిక సంస్థలను కేటగిరీలుగా విభజించాలని ఆదేశించారు. దీంతో వాటికి ప్రత్యేక సాయం అందించే వీలు కలుగుతుందన్నారు. స్థానిక సంస్థల వర్గీకరణ ప్రక్రియను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. ఇందుకు అవసరమైన చట్టసవరణ చేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. బుధవారం సచివాలయంలో 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులు ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆర్థిక సంఘం సిఫారుసులను సీఎంకు అందజేశారు. స్థానిక సంస్థల బలోపేతానికి ఆర్థిక-ఆర్థికేతర అంశాలపై ఆర్థిక సంఘం సిఫార్సులు చేసింది.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'పంచాయతీల అభివృద్ధికి ఏటా నరేగా సహా వివిధ రూపాల్లో సమకూరుతున్న నిధుల మొత్తాన్ని క్రోడీకరించాలి. పంచాయతీల నిర్వహణకు ఏ మేరకు అవసరాలు ఉన్నాయో గుర్తించాలి. ఈ పక్రియను పూర్తి చేస్తే ఏ విధంగా సాయం అందించాలి...? స్థానిక సంస్థల్ని ఏ విధంగా బలోపేతం చేయాలి...? అనే అంశాలపై విధి విధానాలు రూపొందించడానికి వీలు కలుగుతుంది. ఉపాధి హామీ పథకం కింద పెద్ద ఎత్తున కేంద్రం నుంచి నిధులు వస్తున్నాయి. అయితే ఆ మేరకు ఆస్తుల కల్పన జరుగుతుందో, లేదో అనే విషయాన్ని నిరంతరం పరిశీలించుకోవాలి. స్థానిక సంస్థలు స్వయం సమృద్ధి సాధించేలా అధికారులు ప్రయత్నించాలి. ఇదే విధంగా పట్టణ స్థానిక సంస్థలనూ ఆర్థికంగా బలోపేతం చేస్తూ, మరిన్ని ఆదాయార్జన మార్గాలను అన్వేషించాలి. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఫైనాన్స్ కమిషన్ నిధులతో పాటు-, రాష్ట్ర ప్రభుత్వం కూడా మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చే నిధులను కొంత మేర పెంచితే వాటిని స్థానిక సంస్థలు సద్వినియోగం చేసుకోవాల్సి ఉంటుంది. అలాగే, వనరులు తక్కువగా ఉండి... సామాజికంగా వెనకబడి ఉన్న స్థానిక సంస్థల్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ఇదే సమయంలో స్థానిక సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించేలా అవగాహన కల్పించాలి. నిధులు తీసుకోవడంతో పాటు-, వాటిని సద్వినియోగం చేసుకునేలా స్థానిక ప్రజాప్రతినిధులు వ్యవహరించాలి. ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించేది స్థానిక సంస్థలు. దీనిని దృష్టిలో పెట్టు-కుని స్థానిక సంస్థల్లో పని చేసే ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు విధులు నిర్వర్తించాలి.

## నెలాఖరుకు నల్లబర్లీ పొగాకు కొనుగోళ్లు పూర్తి

### వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశం



అమరావతి: రాష్ట్రంలో రైతులు పండించిన నల్లబర్లీ పొగాకు కొనుగోళ్లు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని, సెప్టెంబర్ నెలాఖరుకు నల్ల బర్లీ పొగాకు కొనుగోళ్లు పూర్తి అవ్వాలని మార్క్ ఫెడ్ అధికారులను వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. బుధవారం వెలగపూడి సచివాలయంలో వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల ఉన్నతాధికారులతో పొగాకు, ప్రత్తి కొనుగోళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రైతు శ్రమ వృథా కాకుండా, మార్కెట్‌లో సమయానికి పంట కొనుగోళ్లు జరిగేలా ప్రభుత్వ యంత్రాంగం కట్టు-దిట్టమైన చర్యలు తీసుకుంటోందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. రైతు ప్రయోజనం దృష్టిలో పెట్టుకుని పారదర్శకంగా కొనుగోళ్లు జరిగేలా చర్యలు తీసుకుంటు-న్నామని తెలిపారు. వాణిజ్య కేంద్రాల్లో ఎటు-వంటి అవినీతి, ఇబ్బందులు చోటు-చేసుకోకుండా ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను నియమించామని, రైతు శ్రేయస్సే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యత అని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రంలో నల్లబర్లీ పొగాకును 80 మిలియన్ కిలోలు పండించటం జరిగిందని, ఇప్పటివరకు 22 కంపెనీలు 40 మిలియన్ కిలోలు కొన్నారని, అదే విధంగా 15 మిలియన్ కిలోలు ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 55 మిలియన్ కిలోలు కొనడంతో ఇంకా 20 మిలియన్ కిలోలు ప్రయివేట్ కంపెనీ వారు అత్యవసరంగా ఈ నెల చివరి లోగా కొనాలని ఆదేశించారు. మిగిలిన 5 కిలోలు మార్క్ ఫెడ్ కొనుగోలు చేస్తుందన్నారు. 2025-26 రబి సీజన్ లో నల్లబెర్లి పొగాకు ను ఎవరు పండించకూడదని ఇందుకోసం 740 జీవో విడుదల చేసామన్నారు.



2లో..

## కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్

ప్రజలకు దమ్మిడీ మేలు చేసేది కాదు

కాంగ్రెస్‌పై మరోమారు కెటిఆర్ విమర్శలు



2లో..

## ఓటేస్తే భవిష్యత్‌కు గ్యారెంటీ

యూరియా బస్తా కూడా ఇవ్వలేక పోతున్నారు

రెండేళ్లుగా రైతులకు వరుస ఎరువుల కష్టాలు

ఉల్లి ధరలు పతనమైనా పట్టించుకోవడం లేదు

మార్కెట్ స్థిరీకరణ డబ్బులు ఏం చేశారు

ఎక్స్ వేదికగా జగన్ విమర్శలు



2లో..

## యూరియా ఎందుకు దొరకడం లేదో చెప్పండి

చంద్రబాబు ఉంటే కరువు లేదంటే..అదంటే అతివృష్టి

సుగాలి ప్రీతి కుటుంబానికి ఎందుకు న్యాయం చేయలేదు

కూటమి ప్రభుత్వంపై బొత్స విసుర్లు



2లో..

## బిఆర్‌ఎస్‌ను హస్తగతం చేసుకునే కుట్రలు

రేపు కెటిఆర్‌కు కూడా ఇలాంటి గతే పడుతుంది

నన్ను బయటకు పంపేందుకు ఎప్పటినుంచో ప్లాన్‌లు

కెసిఆర్ ఇది గుర్తించి ముందుకు సాగాలి

గుంటనక్కలు హరీష్, సంతోష్‌ల పట్ల జాగ్రత్త

రేవంత్‌తో కుమ్మక్కయిన హరీష్ రీవు

మీడియా సమావేశంలో కవిత సంచలన వ్యాఖ్యలు



2లో..

## హరీష్ రావు, రేవంత్ కుమ్మక్కు నిజమే

గతంలోనే తాను ఈ విషయం చెప్పా

ఇప్పుడు కవిత కొత్తగా చెప్పిందేమీ లేదు

పోచంపల్లి, నవీన్‌రావు అక్రమాలపై విచారణ జరపాలి

మీడియాతో ఎంపి రఘునందన్ రావు డిమాండ్



## తెలంగాణ వస్తే అభివృద్ధి జరుగుతుందని మోసపోయాం

పాలమూరును ఎండబెట్టిన కెసిఆర్

ఎంపిగా గెలిపించినా పట్టించుకోని నేత

గ్రీన్ ఛానల్ ద్వారా ప్రజెక్టులకు నిధులు మంజూరు

మూసాపేట కార్నింగ్కంపెనీలో రెండో యూనిట్ ప్రారంభం

అవకాశాలను అంది పుచ్చుకోవాలని సిఎం రేవంత్ పిలుపు

తెలంగాణ ఉద్యమంలో పాలమూరు జిల్లా అండగా నిలిచింది. కెసిఆర్ మహబూబ్‌నగర్ ఎంపిగా గెలిపించారని సిఎం అన్నారు.కెసిఆర్‌ను ఎంపిగా గెలిపించినా తమ ప్రాంతానికి సముచిత న్యాయం జరగలేదని సిఎం రేవంత్ మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో పలు ప్రాజెక్టులు సంపూర్ణంగా పూర్తి కాలేదు. పేరుకే పాలమూరు వర్సిటీ- అయినా.. పిజి కాలేజీగానే మిగిలింది. చదువు, ఉపాధి, నీటిపారుదలలో జిల్లాను అభివృద్ధి చేసుకోవాలి. ప్రణాళికలు రచించుకోకపోతే జిల్లాకు శాశ్వతంగా అన్యాయం జరుగుతుంది. జిల్లాకు ట్రిపుల్ ఐటీని మంజూరు చేసుకున్నాం.

మహబూబ్ నగర్: ఒకప్పుడు పాలమూరు వలసల జిల్లాగా ఉండేదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఎక్కడ తట్ట పని, పార పని ఉన్నా పాలమూరు జిల్లా వారే కూలీలని తెలిపారు. అందుకు ప్రధాన కారణం మనం చదువులో వెనకబడి ఉండటమే అని పేర్కొన్నారు. స్వరాష్ట్రం వస్తే.. అభివృద్ధి జరుగుతుందని భావించామని చెప్పుకొచ్చారు. కానీ తెలంగాణ వచ్చాక కూడా అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముసాపేట మండలం వేముల కార్నింగ్ కంపెనీలో రెండవ యూనిట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..అప్పట్లో పాలమూరు విశ్వవిద్యాలయం కేవలం ఒక ఏ కాలేజీలా మాత్రమే ఉండిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇప్పుడు రాష్ట్రాన్ని నడిపించే అవకాశం వచ్చిందని తెలిపారు. ఇపుడు విద్యా, ఉపాధి, అవకాశాలను జిల్లా అంది పుచ్చుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అప్పట్లో దివంగత నేత ఇందిరా గాంధీ ఎస్సీ,ఎస్టీలకు భూములు అసైన్ చేసిందని పేర్కొన్నారు. ఇపుడు చదువుకుంటేనే తలరాత మారుతుందని స్పష్టం చేశారు. మీరు చదువుకోవాలంటే కావలసిన వసతుల కల్పన బాధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. గ్రీన్ ఛానల్ ద్వారా జిల్లా ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేస్తున్నామని చెప్పారు.పాలమూరు జిల్లా ఒకనాడు వలసలకు మారుపేరు అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా మూసపేటలో సిఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. అనంతరం ఏర్పాటు- చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. పాలమూరు బిడ్డల భాగస్వామ్యం లేకుండా ఏ ప్రాజెక్టు నిర్మాణం జరగలేదని పేర్కొన్నారు. చదువు, నీళ్లు జిల్లా ప్రజలకు అందుబాటు-లో లేక వలసలు పోయారు.

## ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదు



భద్రాద్రి కొత్తగూడెం: హనుమాన్ గుడి లేని ఊరు ఉండొచ్చు గానీ.. ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పేదలందరికీ ఇళ్లు వచ్చేలా చేయాలన్నా.. ధరణి భూతం నుంచి రైతులకు విముక్తి కల్పించాలన్నా సమర్థుడైన మంత్రి కావాలని భావించా. అందుకే, పార్టీ అధిష్ఠానాన్ని ఒప్పించి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి గృహనిర్మాణ, రెవెన్యూ శాఖలు అప్పగించా. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని మంత్రి పొంగులేటి విజయవంతం చేశారని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఏర్పాటు చేసిన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం దామరచర్లలో నిర్వహించిన బహిరంగసభలో సీఎం ప్రసంగించారు. ఇల్లులేని ప్రతి పేదవాడికి ఇల్లు ఇస్తామని గతంలో వైఎస్ఆర్ ప్రకటించారు. రాష్ట్రంలో 2004 నుంచి 2014 మధ్య 22 లక్షల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించి ఇచ్చింది. ఇందిరమ్మ ఇళ్లలోకి పేదలు ప్రవేశించినప్పుడు వచ్చే ఆనందం వెలకట్టలేనిది. పేదల కష్టాలు మాకు తెలుసు కాబట్టే .. పేదరికాన్ని రూపుమాపాలని నిర్ణయించుకున్నాం. రాష్ట్ర ప్రజలకు పదేళ్లపాటు–.. కొత్త రేషన్ కార్డులు అంటే ఏంటో తెలియదు. మా ప్రభుత్వం రాగానే లక్షలాది రేషన్ కార్డులు, ఇళ్లు ఇచ్చాం. మేము ఏ బియ్యం తింటున్నామో.. పేదలకూ అవే సన్నబియ్యం ఇస్తున్నాంఅని రేవంత్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ విషనాగు. ఈ పాములో కాలకూట విషం ఉంది. అయితే, ప్రజలు దాని కోరలు ఎప్పుడో పీకేశారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డితో కుమ్మక్కయ్యారంటూ కవిత చేసిన వ్యాఖ్యలపైనా ఆయన స్పందించారు. లక్ష కోట్లు– దోచుకున్న వ్యక్తి ఇంట్లో కలహాలు మొదలయ్యాయి. పంపకాల్లో తేడాలు వచ్చి ఒకరినొకరు కొట్టుకుంటున్నారు. అక్క, అన్న, చెల్లి, బావ ఒకరినొకరు కత్తులతో పొడుచుకుంటున్నారు. దోపిడీ సొమ్ము వాళ్లింట్లో చిచ్చు పెట్టింది. సంపాదించుకున్న టీవీలు, పేపర్ల కోసం కొట్టుకుంటున్నారు. వాళ్లు వాళ్లు కొట్టు–కుంటూ మాపై నిందలు వేస్తున్నారు. మీ పంచాయితీల్లోకి మమ్మల్ని లాగొద్దు. చచ్చిన పామును మళ్లీ చంపాల్సిన అవసరం మాకేముంది. బీఆర్ఎస్ ను ప్రజలే బొందపెట్టారని సీఎం రేవంత్ మండిపడ్డారు. దామరచర్ల బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, సొంతిల్లు అనేది ప్రతి పేదవాడి జీవితస్వప్నం అని.. గత పదేళ్లు పేదలకు ప్రభుత్వ ఇళ్లు దక్కలేదని అన్నారు. ఏటా 2 లక్షల ఇళ్లు కట్టినా పదేళ్లలో 20 లక్షల మందికి వచ్చేవని.. కానీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అంటూ గత ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టిందని విమర్శించారు. ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కళ్లలో ఆనందం కనబడుతోంది. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

బీఆర్ఎస్ తెచ్చిన ధరణికి పాతరేసి భూభారతి తీసుకొచ్చి రైతుల సమస్యలు పరిష్కరించామని వెల్లడించారు. మునుపెన్నడూ లేని విధంగా రేషన్ షాపుల్లో సన్నబియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. మన పిల్లలు బర్రెలు, గొర్రెలు కాచుకోవాలని కేసీఆర్ పార్టీ వాళ్లు అంటారని.. వాళ్ల పిల్లలు మాత్రం చదువుకుని రాజ్యం ఏలి దోచుకుంటారట అంటూ తీవ్రంగా విమర్శించారు. టీవీలు, పేపర్లు సంపాదించుకున్నారు.. వాటి కోసం కొట్టు–కుంటు–న్నారని ఆరోపించారు. దోపిడీ సొమ్మే ఇవాళ వాళ్ల మధ్య చిచ్చు పెట్టిందని, వాటాల కోసం వాళ్లు వాళ్లు కొట్టుకుంటూ మాపై నిందలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పార్టీని ప్రజలే బొంద పెట్టారని.. సచ్చిన పామును చంపాల్సిన అవసరం మాకేముందని ఎద్దేవా చేశారు. మీ కుటుంబ పంచాయితీలోకి మమ్మల్ని లాగొద్దని హెచ్చరించారు. బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్ల పైలాన్???ను ఆవిష్కరించారు సీఎం రేవంత్. అనంతరం ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులతో కలిసి గృహ ప్రవేశం చేశారు. తెలంగాణ తొలి దశ ఉద్యమం ఖమ్మం జిల్లా పాల్వంచలోనే మొదలైందని, ఖమ్మం జిల్లా ప్రజల తెలంగాణకు దిశ దిశను చూపించారన్నారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలబడాలని కమ్యూనిస్టులు కాంగ్రెస్‌తో కలిశారు. ఇది ఎన్నికల స్టంట్ కాదు. ప్రజలు ఆలోచన చేయాలి. రోటి, కప్డా, మకాన్ అనే నినాదాన్ని నాడు ఇందిరమ్మ కొనసాగిస్తే, అదే నినాదాన్ని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోంది. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి గల్లీ గల్లీ.. ఊరు ఊరు తిరిగి ప్రతి పేద వాడికి 25 లక్షల ఇండ్లు కట్టించి ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు ఉన్న ఊర్లోనే ఓట్లు– అడుగుతామని 2023 ఎన్నికల్లో కేసీఆర్‌కు సవాలు విసిరా. పేదలు ఇందిరమ్మ ఇళ్లలోకి గృహ ప్రవేశం చేసినప్పుడు కలిగిన ఆనందం నేను జూబ్లీహిల్స్‌లో గృహప్రవేశం చేసిన రోజు కూడా రాలేదన్నారు. 4500 ఇండ్లు కేవలం అశ్వరావు పేటకు ఇచ్చా. కొందరికి పేదరికం అంటే ఎక్స్ కర్షన్.. మేము పేద వర్గంలో పుట్టి పెరిగి, వారితో అన్ని సమానంగా పంచుకున్నాం. పేదలుగా బతకడం మా జీవన విధానం. పేదరికం తెలిసి, కుటుంబ సభ్యులుగా భావించే పార్టీ కాంగ్రెస్ పార్టీ. ఇందిరమ్మను పేద ప్రజల గుండెల్లో అమ్మలా గుడి కట్టుకున్నారు. పేదలు కళ్లు కాయలు కాసేలా వేచి చూసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి సంక్షేమం అందలేదు.

ఉమ్మడి ఖమ్మం జిల్లా సమయస్ఫూర్తి కలిగిన జిల్లా. అందుకే ఈ జిల్లా నుంచి ముగ్గురు మంత్రులను చేశాం. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలి. పదేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఉండి ఉంటే పేద వర్గాల కష్టాలు తీరిపోయేవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కర్యక్రమంలో మంత్రి పొంగులేటి, ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునే కుట్రలు



హైదరాబాద్: బిఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునేందుకు గుంటనక్కల్లా చుట్టూ చేరిన హరీష్ రావు, సంతోష్ రావులతో జాగ్రత్త అంటూ కెసిఆర్ తనయ కవిత హెచ్చరించారు. అధికారంలో ఉండగా అడ్డగోలుగా సంపాదించుకున్న వీరు ఇప్పుడు మీకు కూడా ఎసరు పెట్టే పనిలో ఉన్నారు..తస్మాత్ జాగ్రత్త అని అన్నారు. అన్నా రామన్నా నీవు కూడా వరితో జాగ్రత్త అంటూ హెచ్చరికలు చేశారు. నన్ను పార్టీ నుంచి బయటకు పంపడానికి కారణమైన వీరు మన కుటుంబం విచ్ఛిన్నం కావాలని పన్నాగం పన్నారని అన్నారు. బిఆర్ఎస్‌లోని కొందరు తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేశారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌ను ఉద్దేశించి ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. భారత రాష్ట్ర సమితి నుంచి సస్పెండ్ చేసిన నేపథ్యంలో కవిత మీడియా సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో మాట్లాడుతూ.. భారత రాష్ట్ర సమితి ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఈ సందర్భంగా కవిత ప్రకటించారు. పార్టీలో ఉంటూ కేవలం డబ్బు సంపాదించుకోవాలనే ఆలోచన ఉన్నవాళ్లు, వ్యక్తిగత లబ్ధి పొందాలనుకునే వాళ్లు మేం ముగ్గురం కలిసి ఉండకూడదని ఇలా కుట్రలు చేశారని కవిత ఆరోపించారు. ఈ సందర్భంగా ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. మా కుటుంబం బాగుండొద్దు.. మేం విచ్ఛిన్నమైతేనే వాళ్లకు అధికారం వస్తుంది. నేను, నాన్న, అన్న కలిసి ఉండటం చాలా మందికి ఇష్టం లేదు. దీనిలో భాగంగా మొదటిగా నన్ను బయటకు పంపించారు. అదిక్కడితో ఆగదు. నాన్నా.. మీ చుట్టూ ఏం జరుగుతుందో ఓసారి చూసుకోండి. రేపటి నాడు ఇదే ప్రమాదం రామన్న (కేటీ–ఆర్)కు, మీకూ పొంచి ఉంది. భారత రాష్ట్ర సమితిని హస్తగతం చేసుకునే కుట్రలోనే నన్ను బయటకు పంపించారని కవిత వ్యాఖ్యానించారు. అక్రమ కేసులు పెట్టి తిహార్ జైలులో ఐదున్నర నెలలు ఉండి వచ్చాక గతేడాది నవంబర్ 23 నుంచి ప్రజాక్షేత్రంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టానని కవిత తెలిపారు. గురుకులాలు, బీసీ రిజర్వేషన్లు, మహిళలకు రూ.2500 ఆర్థిక సాయం అందించాలని పోస్ట్ కార్డు ఉద్యమం చేశామన్నారు. తెలంగాణ తల్లి స్వరూపాన్ని మార్చినపుడు గళమెత్తినట్లు– చెప్పారు. బనకచర్ల, భద్రాచలం సమీపంలోని ముంపు గ్రామాల అంశాలపై రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించినట్లు– కవిత తెలిపారు. సీఎం సొంత జిల్లాలో భూనిర్వాసితులకు అండగా ఉన్నామని చెప్పారు. 47 నియోజకవర్గాల్లో పార్టీ కార్యకర్తలను కలుపుకొని.. గులాబీ కండువాలతో అనేక ప్రజాసమస్యలపై మాట్లాడామన్నారు. ఇవన్నీ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు ఎలా అవుతాయని ఆమె ప్రశ్నించారు. ఈ అంశంపై భారత రాష్ట్ర సమితి పెద్దలు పునరాలోచన చేయాలన్నారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బీసీల అంశంపై మాట్లాడుతుంటే పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నట్లు– చిలువలు పలువలుగా ప్రచారం చేశారు. సామాజిక తెలంగాణకు కట్టుబడి ఉన్నానని చెప్పాను. దానిలో తప్పేముంది? నా తండ్రి కేసీఆర్ చిటికెన వేలు పట్టుకుని ఓనమాలు నేర్చుకున్నా. ఆయన స్ఫూర్తితోనే సామాజిక తెలంగాణ అని మాట్లాడా. స్వతంత్ర భారతంలో దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పిన గొప్ప నాయకుడు కేసీఆర్. చెప్పింది చెప్పినట్లు– ఆయన చేశారు. ప్రతి కులాన్ని కాపాడుకునే ప్రయత్నం చేశారు. అది సామాజిక తెలంగాణ కాదా? నేనేమైనా తప్పు మాట్లాడానా? సామాజిక తెలంగాణ భారత రాష్ట్ర సమితికి అవసరం లేదా? భౌగోళిక తెలంగాణ వస్తే సరిపోతుందా? బంగారు తెలంగాణ అంటే హరీశ్‌రావు, సంతోష్ ఇళ్లల్లో బంగారం ఉంటే అవుతుందా?సమాజంలో ప్రతి ఒక్కరూ బాగుంటేనే బంగారు తెలంగాణ అవుతుందని అంటూ అనేక విషయాలన మీడియాముందుంచారు. తనపై ఎలా కుట్రలు సాగించారో సోదాహరణంగా వివరించారు. నేను రామన్నను గడ్డం పట్టుకొని, బుజ్జగించి అడుగుతున్నా. ఒక చెల్లిని, మహిళా ఎమ్మెల్సీని.. నాపై కుట్రలు జరుగుతున్నాయని గతంలో తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ పెట్టి చెప్పా. మీరు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు.

# ఓటేస్తే భవిష్యత్‌కు గ్యారెంటీ అన్నారు



అమరావతి: చంద్రబాబూ.. మీకు ఓటేస్తే భవిష్యత్తుకు గ్యారంటీ– అన్నారు. కాని, రైతులకు గతంలో సులభంగా దొరికే బస్తా యూరియా కూడా ఇవ్వలేక పోతున్నారు.. ఇంత అధ్వాన్నంగా ప్రభుత్వాన్ని నడుపుతారా అంటూ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా కొరత, రైతుల అవస్థలపై ఆయన ట్వీట్ చేస్తూ.. చంద్రబాబు సర్కార్ నిర్లక్ష్యంపై తీవ్రంగా మండిపడ్డారు. మీరు అధికారంలోకి వచ్చింది మొదలు వరుసగా ఈ రెండేళ్లపాటు– రైతులకు ఎరువుల కష్టాలే. బస్తా యూరియా కోసం రోజుల తరబడి రైతులు క్యూల్లో నిలబడే దారుణ పరిస్థితిని ఎందుకు తీసుకొచ్చారు? మరో వైపు తాజాగా ఉల్లి, చీనీ, మినుము ధరలు కూడా పతనమై రైతులు లబోదిబో మంటున్నారు. పరిస్థితులు ఇంత దారుణంగా ఉన్నా మీలో కనీసం చలనం లేదు చంద్రబాబూ? అన్నారు. ఏటా ఏ సీజన్‌లో ఎంత విస్తీర్ణంలో పంటలు సాగవుతాయి, ఎరువులు ఎంత పంపిణీ చేయాలన్నదానిపై ప్రతిఏటా ప్రభుత్వంలో జరిగే కసరత్తే కదా. మరి యూరియా సమస్య ఎందుకు వచ్చింది? ఐదేళ్ల మా పాలనలో ఇలాంటి సమస్య ఎప్పుడూ లేదన్నది వాస్తవం కాదా? ఇవాళ మీరు వైఫల్యం చెందారంటే ప్రభుత్వం అనేది సరిగ్గా పనిచేయడంలేదనే కదా అర్థం‘ అంటూ వైఎస్ జగన్ నిలదీశారు. ప్రభుత్వం నుంచి కిందకు వెళ్లిన ఎరువులను మీ పార్టీ నాయకులే దారి మళ్లించి అధిక ధరకు అమ్ముకుంటు–న్నారు. మరో వైపు ప్రైవేటు– వ్యాపారులు నల్లబజారుకు తరలించి, వాటిని బ్లాక్ చేసి, బస్తా యూరియా రేటు– రూ.267లు అయితే, దీనికి మరో రూ.200లు అధికంగా అమ్ముకుంటు–న్నారు. అక్రమ నిల్వలపై తనిఖీల్లేవు, ఎవ్వరిమీదా చర్యల్లేవు. ఆఈ÷ూలకు, ఇఔలకు సరైన కేటాయింపులు లేవు. దీనికి కారకులు మీరేకదా చంద్రబాబూ.. మా హయాంలో ఆర్‌బికెల 12 లక్షల టన్నుల ఎరువులను రైతుల వద్దకే స్లపైచేశాం. మార్కెట్ రేటు– కన్నా రూ.50ల తక్కువ రేటుకు రైతుకు అందించగలిగాం. మీరెందుకు ఆపని చేయలేకపోతున్నారు చంద్రబాబుగారూ? ఎందుకంటే బ్లాక్ మార్కెట్‌ల నుంచి మీ కొచ్చే కమీషన్లకోసం కాదా?అన్నారు. మరో వైపు పంటలకు గిట్టుబాటు ధరలు రాక రైతులు లబోదిబోమంటున్నారు. వరుసగా పంటల ధరలు పతనమవుతున్నా, ఈ రెండేళ్లలో వరి, మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్కజొన్న, సజ్జ, రాగులు, అరటి, చీనీ, కోకో, పొగాకు ధరలు పడిపోయి రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా, చిత్తశుద్ధితో ఏరోజూ రైతును ఆదుకోలేదు. క్వింటా ఉల్లి సగటున క్వింటాలుకు రూ.400–500లకు క్షీణించినా పట్టించుకునే నాథుడే లేడు. మరోవైపు ఇదే ఉల్లిని బహిరంగ మార్కెట్లో కిలో రూ.35లకు పైగా అమ్ముతున్నారు. మా ప్రభుత్వ హయాంలో ఉల్లి క్వింటా రూ.4వేల నుంచి రూ.12వేలు అమ్ముడయ్యేది. అంటే కేజీ రూ.40 నుంచి, రూ.120 దాకా రైతులు అమ్ముకున్నారు. ధరలు పతనమైనప్పుడు మా హయాంలో ప్రభుత్వమే జోక్యంచేసుకుని గిట్టు–బాటు– ధరలు కల్పించింది. మా ఐదేళ్ల కాలంలో, రైతులకు ఇలాంటి కష్టకాలం వచ్చినప్పుడు, 9,025 టన్నులను ఉల్లిని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు తోడుగా నిలబడ్డాం. చీనీ ధర కూడా ఇప్పుడు మీ హయాంలో పడిపోయి టన్ను రూ.6వేల నుంచి రూ.12వేలు మాత్రమే పలుకుతోంది. మా హయాంలో టన్నుకు కనిష్టంగా రూ.30 వేలు, గరిష్టంగా రూ.1లక్ష ధర రైతులకు లభించింది. కోవిడ్‌లాంటి మహమ్మారి ప్రపంచాన్ని కుదిపేసిన సమయంలో రైతుల వద్ద చీనీ పంట ఉండిపోతే, ప్రభుత్వమే కొనుగోలు చేసి, ప్రత్యేక రైళ్లు ప్రవేశపెట్టి ఒక ప్రభుత్వంగా రైతులను ఆదుకోవడానికి అన్నిరకాలుగా చర్యలు తీసుకున్నాం. ఇప్పుడు ఇంత సంక్షోభం వచ్చినా చంద్రబాబుగారూ మీరు పట్టించుకోవడంలేదు. నిద్ర నటించేవాళ్లని ఎవరైనా లేపగలరా?‘ అంటూ వైఎస్ జగన్ దుయ్యబట్టారు. మేం ఏర్పాటు– చేసిన ధరలస్థిరీకరణ నిధికి ఎగనామం పెట్టారు. దీనికింద రూ.7,802 కోట్లు– ఖర్చుచేసి మేం రైతులకు తోడుగా నిలబడితే మీరు ఆ విధానానికి మంగళం పాడారు.

మీకు ఓటేస్తే భవిష్యత్తుకు గ్యారంటీ– అన్నారు. కాని, రైతులకు గతంలో సులభంగా దొరికే బస్తా యూరియా కూడా ఇవ్వలేకపోతున్నారు. ఇంత అధ్వాన్నంగా ప్రభుత్వాన్ని నడుపుతారా? మీరు అధికారంలోకి వచ్చింది మొదలు వరుసగా ఈ రెండేళ్లపాటు– రైతులకు ఎరువుల కష్టాలే. ఏ సీజన్‌లో పంట నష్టం వస్తే, అదే సీజన్ ముగిసేలోపు ఇచ్చే ఇన్‌పుట్ సబ్సిడీ, మరుసటి సీజన్‌లోగా ఇచ్చే క్రాప్ ఇన్సూరెన్స్(పంట నష్టపరిహారం)ను అందించే పద్ధతినీ ధ్వంసంచేశారు. రైతులకు సున్నా వడ్డీ పథకాన్నీ ఎత్తివేశారు. మేం క్రమం తప్పకుండా ఇస్తున్న రైతు భరోసాను ఎత్తివేసి, పీఎం కిసాన్‌తో సంబంధం లేకుండా, రైతులకు పెట్టు–బడి సహాయం కింద ఏడాదికి రూ.20వేలు, అన్నదాత సుఖీభవ పేరుతో ఇస్తామని ఎన్నికల్లో మాట ఇచ్చి, వెన్నుపోటు– పొడిచారు. మొదటి ఏడాది ఎగ్గొట్టారు. రెండేళ్లకు కలిపి రూ.40వేలు ఇవ్వాల్సి ఉంటే ఇచ్చింది రూ.5వేలు మాత్రమే. అదికూడా సుమారు 7 లక్షల మంది రైతు కుటు–ంబాలకు ఎగ్గొట్టారు. అందుకే బాబు ష్యూరిటీ–, మోసం గ్యారంటీ–‘ అంటూ వైఎస్ జగన్ ఎండగట్టారు.

## యూరియా ఎందుకు దొరకడం లేదో చెప్పండి

కాకినాడ: ఊగిపోయి మాట్లాడావు కదా.. ఇప్పుడు ఏమైంది నీ పౌరుషం పవన్ అని శాసన మండలి ప్రతిపక్షనేత బొత్స సత్యానారాయణ ప్రశ్నించారు. కాకినాడలో బొత్స మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం రైతులను పట్టించుకునేవారే లేకుండాపోయారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఒక బస్తా యూరియా కోసం రైతులు నానా అగచాట్లు– పడుతున్నారు. వ్యవసాయం దండగ,లాభంలేదని చంద్రబాబు బుర్రలో ఉంది. చంద్రబాబు అధికారంలో ఉంటే అతివృష్టి లేకపోతే అనావృష్టి. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో యూరియా ఎందుకు దొరుకుంతుంది? కూటమి అధికారంలో ఉన్న ఏపీలో యూరియా ఎందుకు దొరకడం లేదు. 9వ తేదీన రైతు సంఘాలతో కలిసి ఉద్యమిస్తాం. ఆర్డీవో ఆఫీసుల్లో వినతి పత్రాలు ఇస్తాం అని బొత్స అన్నారు. 32మంది బలిదానాలతో విశాఖ ఉక్కు పరిశ్రమ వచ్చింది. విశాఖ ఉక్కుపై ప్రజల్ని చైతన్య పరుస్తాం. విశాఖ ఉక్కుకోసం పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం. విశాఖ ఉక్కు గురించి సీఎం,డిప్యూటీ– సీఎం ఎందుకు మాట్లాడరు. పవన్ కల్యాణ్ ఉగిపోయి మాట్లాడావు కదా.. ఏమైందీ మీ పౌరుషం. ఎన్నికలకు పెద్ద పెద్ద మాటలు మాట్లాడిన వాళ్లు ఇప్పుడు ఏమయ్యారు. విశాఖ ఉక్కుపై ప్రభుత్వ భవిష్యత్తు కార్యచరణ ఏంటీ–? పవన్.. మీరు ఉప్పు కారం తినడం లేదా?. ప్రధాని మోదీతో విశాఖ ఉక్కు గురించి చంద్రబాబు ఏం మాట్లాడారు. 15నెలల్లో కూటమి ప్రభుత్వం రూ.2లక్షల కోట్లు– అప్పు చేసిందని వ్యాఖ్యానించారు. 15 నెలలు గడిచిన సుగాలి ప్రీతి కుటుంబానికి ఎందుకు న్యాయం చేయలేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. డిప్యూటీ సీఎం తెలిసి మాట్లాడుతున్నారా? తెలియక మాట్లాడుతున్నారా? అంటూ బొత్స మండిపడ్డారు. దమ్ములు గురించి మాట్లాడటానికి ఇవి మల్ల యుద్ధాలు కాదని ఆయన ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష హోదా ఇవ్వండి..అసెంబ్లీ లో తేల్చుకుంటామని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 15 నెలల్లో రెండు లక్షలు కోట్లు– అప్పులు తెచ్చారని.. ఈ విషయం వాస్తవం కాకపోతే.. వెంటనే బయట పెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చట్టాన్ని చేతిలో తీసుకుని అక్రమంగా అరెస్ట్ లు చేస్తున్నారని ఆరోపించారు. 2029లో వైసీపీ అధికారంలోకి వస్తుందని.. మళ్లీ జగన్ సీఎం అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీరు ఎప్పటికప్పుడు ఎండగడుతామని బొత్స అన్నారు.

## అవినీతి కారణంగా బిఆర్ఎస్ అంతర్ధానం !

బిఆర్ఎస్‌లో అవినీతి ఉందని, పాలనను అడ్డంపెట్టుకుని అందరూ బాగా సంపాదించారని కవిత వ్యాఖ్యల వల్ల మరింత స్పష్టం అయ్యింది. హరీష్ రావు, సంతోష్ రావులు బాగా సంపాదించారని కవితే స్వయంగా ఆరోపిస్తున్నారు. వారే మీడియాను ఆడిస్తున్నారని కూడా చెప్పారు. కెసిఆర్ కుటుంబాన్ని విచ్ఛిన్నం చేయడమే వారి లక్ష్యం అని కూడా ఆమె చెప్పారు. మొత్తంగా ఇదంతా బిఆర్ఎస్‌లో అంతర్గత సమస్యలకు కారణంగా చూడాలి. అన్నింటికీ మించి కెసిఆర్ కేవలం ఫామ్‌హౌజ్‌కే పరిమితంకావడం, అధికారం పోగానే ప్రజల్లోకి రాకపోవడం వల్ల పార్టీ పతనానికి చేరిందని చెప్పాలి. అధికారం ఉండగా అవినీతిలో మునిగారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను కాలరాశారు. అధికారం, డబ్బుతో విర్రవీగారు. తాను అచేతనంగా మారడంతో సమస్యలు వస్తున్నాయని ఇప్పుడు కెసిఆర్ గుర్తించడం లేదు. తాను కట్టిన కాళేశ్వరం సకల సమస్యలకు సమాధానమని చెప్పిన నేత, దానిని ఎదుర్కొనేందుకు ముందుకు రాలేదు. అసెంబ్లీకి ముఖం చాటేశారు. ఇదంతా కేవంల ఏడాదిన్నరలో పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయే దశకు చేరుకోవడానికి కేవలం కెసిఆర్ స్వయంకృతం తప్ప మరోటి కాదు. నాయకుడు అన్న వాడు ఎప్పుడూ ఉత్సాహంగా ముందుకు సాగాలి. అవినీతిని ఎదుర్కోవాలి. అధికారం ఉంటే అనుభవించమే కాదు...అవమానాలు వచ్చినా ధైర్యంగా నిలబడాలి. అప్పుడే నేతగా ప్రజలు గుర్తిస్తారు. కవిత వ్యవహారంతోఇప్పుడు బిఆర్ఎస్ అవినీతి పతాక స్థాయిలో కనిపిస్తోంది. అనేక పథకాల ద్వారా పార్టీలో ఉన్నవారు ఎంతగా సంపాదించారో ప్రజలకు అర్థం అయ్యింది. ప్రాంతీయ పార్టీలు అన్నీ తట్టుకుని నిలబడగలగాలంటే నేత అన్నవాడు గట్టిగా ఉండాలి.

## కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది ఎత్తుకుపోయే బ్యాచ్ తప్ప ఇచ్చే బ్యాచ్ కాదని కేటీఆర్ విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేత ఊకంటి ప్రభాకర్ రావుతో పాటు– 300 మంది కార్యకర్తలు కేటీఆర్ సమక్షంలో చేరారు. దమ్మున్న నాయకుడు ఉంటే దమ్మిడి లేకున్నా సంక్షేమ పథకాలు ఆగవు. చిత్తశుద్ధి గల్ల ప్రభుత్వం ఉంటే పనులు చేస్తది తప్ప సాకులు వెతకదు. ఈ సన్నాసులకు ప్రభుత్వం నడపడం చేతకాదు. ఎంతసేపు ఢిల్లీకి మూటలు పంపడం.. పదవులు కాపాడుకోవాలనే సోయి తప్ప ఇంకోటి లేదు. చివరకు కేసీఆర్‌ను తిట్టాలి అదే వారి పని అని కేటీఆర్ ధ్వజమెత్తారు. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు పార్లమెంట్‌లో తెలంగాణలో అప్పులు ఎంత అని ప్రశ్న వేసిండు. పదేండ్లలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పు, వదిలిపెట్టిపోయిన అప్పు మూడున్నర లక్షల కోట్లు– అని కేంద్రం చెప్పింది. అందులో కేసీఆర్ రాకంటే ముందు 72 వేల కోట్ల అప్పు ఉంది. ఆయన వచ్చిన తర్వాత 2 లక్షల 80 వేల కోట్ల అప్పు చేసిండు. ఇది మాత్రమే అప్పు అంటూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో స్పష్టంగా చెప్పింది. అయినా కాంగ్రెస్ నేతలకు సిగ్గులేదు. ఒకడు ఆరు లక్షలు అంటడు.. ఇంకొకడు ఏడు లక్షలు అంటడు. ఇంకోడు ఎనిమిది లక్షలు.. నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నాడు.. ఆధారం, ప్రామాణికం, పత్రం అడిగితే లేదంటరు. ఉపన్యాసాలు అదరగొట్టాలి.. మీడియా మేనేజ్‌మెంట్ చేసుకోవాలి.. ఇదే కాంగ్రెస్ నేతల పని. వారి మీదికి దృష్టికి రాకుండా.. డైవర్షన్ గేమ్ ఆడుతున్నారు. కాళేశ్వరం, ఫార్ములా రేస్, విద్యుత్ అంశాల మీద సొల్లు పురాణం తప్ప ప్రజలకు పనికొచ్చే పని చేయలేదు అని కేటీ–ఆర్ నిప్పులు చెరిగారు.పంచాయతీ ఎన్నికలు అయినా, ఢిల్లీ ఎన్నికలు అయినా ఎగరాల్సింది గులాబీ జెండానే. కేసీఆర్ నాయకత్వంలో ముందుకు పోవాలి. చిన్నచిన్న సమస్యలు ఉంటాయి.. వాటిని పకక్కన పెట్టాలి. తెలంగాణ ప్రజల కోసం కేసీఆర్ మళ్లీ సీఎం కావాలి. ప్రజలు ఇవాళ కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటు–న్నారు ఎందుకంటే.. మన మధ్యన ఒక పెద్దాయన ఉంటే ఆయన విలువ తెలియదు. ఆయన ఆ పోజిషన్‌లో లేనప్పుడే తెలుస్తుంది. ఎప్పుడైనా చీకటిని చూస్తనే వెలుగు విలువ తెలుస్తుంది. గాడిదను చూస్తేనే గుర్రం విలువ తెలుస్తుంది. ఇవాళ గాడిదులు ఎవరైతే ఉన్నారో వారిని చూసిన తర్వాత కేసీఆర్ విలువ ప్రస్ఫుటంగా తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి మోసపోయామని రైతులు బాధపడుతున్నారు. ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఇస్తామన్న తులం బంగారం ఇవ్వడం లేదు.. చివరకు ఇనుము కూడా ఇవ్వరు. ఇది ఎత్తుకుపోయే బ్యాచ్ తప్ప ఇచ్చే బ్యాచ్ కాదు. ఇది దండుపాళ్యం బ్యాచ్.. బంగారం ఇచ్చే బ్యాచ్ అసలే కాదు. ఒక్కొక్క వర్గాన్ని చైతన్యవంతం చేసి.. గెలుపు దిశగా పయనించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## హరీష్ రావు, రేవంత్ కుమ్మక్కు నిజమే



హైదరాబాద్: రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు కుమ్మక్కయ్యారని తాను గతంలోనే చెప్పానని భాజపా ఎంపీ రఘునందన్ రావు అన్నారు. కవిత కూడా ఇప్పుడు అదే విషయంచెబుతోందని అన్నారు. ఆమె ఇప్పుడు మీడియాతో కొత్తగా చెప్పింది ఏం లేదని పేర్కొన్నారు. వాళ్ల పార్టీ వ్యవహారాల గురించి మాట్లాడదల్చుకోలేదని తెలిపారు. కవిత చెప్పిన మోకిల ప్రాజెక్టు అవకతవకల గురించి విచారించాలని చెప్పారు. పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, నవీన్‌రావు చేసిన అక్రమాలపై విచారణ జరపాలన్నారు.

జడ్పీ అధ్యక్షుడిగా నన్ను ఎవరు ఓడించారో గతంలో కేసీఆర్‌కు చెప్పాను. ఆరోజు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మెదక్ ఎంపీ ఎన్నికల్లో ఇబ్బందిపెట్టాలని చూసినట్లు– గతంలోనే చెప్పా. కవిత ఇంకా వేరే విషయాలు కూడా మాట్లాడితే బాగుండేది. ఆమె మాటలతో భారత రాష్ట్ర సమితి అవినీతి పునాదుల మీద విస్తరించబడిందని తేలింది. మళ్లీ వచ్చే ఎపిసోడ్‌లో భారత రాష్ట్ర సమితి పెద్దలు చేసిన అవినీతిని బయటపెడితే బాగుంటుంది. పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, నవీన్‌రావు చేసిన అక్రమాల మీద మీరు పార్టీలో, ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఎందుకు చర్యలు తీసుకోలేదని రఘునందన్‌రావు కవితను ప్రశ్నించారు.బీఆర్ఎస్ పార్టీలో తాజాగా చోటు–చేసుకున్న పరిణామాల నేపథ్యంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పందించారు. బుధవారం హైదరాబాద్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. దుబ్బాకకు మీ కుటుంబం చేసిన అన్యాయం గురించి తాను అనేక సార్లు చెప్పానన్నారు. అలాగే దుబ్బాకు హరీష్ రావు వల్లే అన్యాయం జరిగిందని కూడా తాను ఆనాడే చెప్పానని తెలిపారు. బీఆర్ఎస్‌లో తాను ఓడిపోవడానికి కారణం ఏమిటో కూడా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు గతంలోనే చెప్పానన్నారు. ఒకే విమానంలో సీఎం రేవంత్ రెడ్డి, హరీష్ రావులు ప్రయాణం చేశారని తాను గతంలోనే చెప్పానని పేర్కొన్నారు. అయితే కవిత చెప్పిన దాంట్లో కొత్తదనం ఏమీ కనిపించడం లేదన్నారు. మోకిల్లాలో జరుగుతున్న విల్లా ప్రాజెక్ట్‌పై విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అలాగే పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రావులపై వెంటనే ఏసీబీ డీజీతో విచారణ జరిపించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయన సూచించారు. గతంలో నార్సింగి టాస్క్‌ఫోర్స్ డీసీపీగా సందీప్ రావు చేసిన అరాచకాలు చెప్పాల్సి ఉండేదన్నారు. సంతోష్ రావు వియ్యంకుడి హోదాలో మాత్రమే సందీప్ రావు అనేక అరాచకాలు చేశారని వివరించారు. అతడి ద్వారానే సంతోష్ రావు సెటిల్‌మెంట్లు చేసేవారన్నారు.

ఉత్తేజిత దినపత్రిక



# ఘోరంగా విఫలమైన చంద్రబాబు పాలన "బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ"

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు**



నందవరం, సెప్టెంబర్ 03 , 2025: రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాల్సిన బాధ్యతను తీసుకున్న టీడీపీ నేత చంద్రబాబు నాయుడు, ఒక్క ఏడాది వ్యవధిలోనే తన అసమర్థతను, అసంకల్పాన్ని, అసాధికారతను నిరూపించుకున్నారని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు. నందవరం మండలం లోని పెద్ద కొత్తిలి గ్రామ పంచాయితీలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన "బాబు ష్యూరిటీ %-% మోసం గ్యారెంటీ" ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న నేతలు ప్రజలకు కూటమి మోసాలను విప్పిచెప్పారు.

ఈ కార్యక్రమం ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక గారి మార్గనిర్దేశనలో, నందవరం మండల కన్వీనర్ జె. శివారెడ్డి గౌడ్ గారి అధ్యక్షతన పెద్ద కొత్తిలి గ్రామ పంచాయితీ నాయకుల, కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.నందవరం మండలం కన్వీనర్ జె. శివారెడ్డి గౌడ్, రాష్ట్ర మేధావుల ఫోరం సంయుక్త కార్యదర్శి కె. ఆర్. లక్ష్మీకాంత్ రెడ్డి, రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి, జడ్పీటీసీ నిఖిల్ చక్రవర్తి, పార్టీ సీనియర్ నాయకులు కె. ఆర్. రామాకోటేశ్వర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి,మహిళా విభాగ జిల్లా ప్రధాన కార్యదర్శి సావిత్రమ్మ, జిల్లా విద్యార్థి విభాగ ప్రధాన కార్యదర్శి ప్రకాష్ని రెడ్డి, నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి,నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షులు చాంద్ భాష, నియోజకవర్గ విద్యార్థి విభాగ అధ్యక్షులు బాలరాం యాదవ్ గార్లు మాట్లాడుతూ ప్రచార హడావిడిలో ప్రజలను మోసించిన చంద్రబాబు కార్యాచరణలో శూన్యం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్లడించిన వివరాల ప్రకారం, 2024 సాధారణ ఎన్నికల సమయంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి మేనిఫెస్టోలో దాదాపు 140కి పైగా హామీలను ఇచ్చారని గుర్తు చేశారు. అయితే ఒక సంవత్సరం గడిచినా ఈ హామీలలో ఒక్కదాన్ని కూడా కార్యరూపంలోకి తేవడం జరగలేదని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు కూటమిలోని ఇతర నేతలు ఈ హామీలను మరిచి, మౌనవ్రతం పాటిస్తూ అధికారాన్ని స్వార్థ ప్రయోజనాలకు వినియోగించుకుంటున్నారని ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాట్లాడుతూ పెన్షన్ల విషయంలో చంద్రబాబు ప్రభుత్వం తీసుకుంటున్న వైఖరి పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. గత వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ప్రతి ఒక్క అర్హుడికి పింఛన్ మంజూరు చేయడం, ఇంటి వద్దకే పెన్షన్లు అందించడాన్ని ప్రజలు చూడగా, ప్రస్తుత కూటమి ప్రభుత్వం పెన్షన్లు "వెరిఫికేషన్" పేరుతో మానసిక,అంగ వైకల్యం వంటి వాటిని చాలా పెన్షన్లు నిలిపివేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. నెలల తరబడి పింఛన్ కోసం ప్రజలు తిరగాల్సిన పరిస్థితిని సృష్టించిందని మండిపడ్డారు. కొత్తగా పింఛన్లు మంజూరు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం, ప్రస్తుతం కొన్ని కేసుల్లో మాత్రం పింఛన్లు మంజూరు చేస్తున్నప్పటికీ అవి కూడా మృతుల భార్యలకు మాత్రమే వస్తున్నాయంటే "కొత్త పింఛన్ రావాలంటే భర్త చావాలి" అన్నట్టుగా తీరు కనిపిస్తోందని, ఇది ప్రభుత్వ అనాగరిక ధోరణికి నిదర్శనమని అన్నారు.

బిప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న వైసీపీ నాయకులు, కార్యకర్తలపై ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయించడం, అరెస్టులు చేయడం, బలప్రయోగంతో అణచివేయడం వంటి చర్యలు చేపడుతోందని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. అభిప్రాయ స్వేచ్ఛను అణచివేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వం త్వరలో ప్రజల చేతుల్లోనే తగిన బుద్ధి పొందుతుందన్నారు. సామాన్య ప్రజల చైతన్యం చంద్రబాబు ప్రభుత్వం పెనుపాయలదేనని వ్యాఖ్యానించారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రానికి వచ్చిన పురోగతి, సామాజిక న్యాయం, ఆర్థిక సమతుల్యత ప్రజల మదిలో నిలిచిపోయిందని నేతలు గుర్తు చేశారు. అర్హత ఆధారితంగా ప్రతిఒక్కరికి ప్రయోజనం చేకూర్చిన జగనన్న పాలనతో పోల్చితే, చంద్రబాబు పాలన ఆశాభంగాన్ని మిగిల్చిందన్నారు. గ్రామ, వార్డు వలంటీర్ వ్యవస్థ, నవరత్నాల అమలు, నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు డబ్బులు జమ చేసే విధానం ప్రజల గుండెల్లో నిలిచిపోయిందని చెప్పారు.

రైతులు, మహిళలు, యువత, వృద్ధుల ఆశలు గాలిలో కలిసిపోయిన చంద్రబాబు హామీలు ఎన్నికల సమయంలో కూటమి నేతలు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో ప్రజలకు వివరించి, అవి అమలు కాలేదని ఇంటింటికీ చెబుతూ "బాబు ష్యూరిటీ %-% మోసం గ్యారెంటీ" అనే నినాదాన్ని ప్రజల్లో నాటుతున్నామని నాయకులు స్పష్టంచేశారు. ఈ ఉద్యమం కేవలం విమర్శకంగా కాకుండా ప్రజల్లో చైతన్యాన్ని కలిగించే ఉద్యమంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు.వచ్చే ఎన్నికల్లో ప్రజల తీర్పు స్పష్టంగా ఉంటుంది ప్రస్తుత పాలనపై విసిగిపోయిన ప్రజలు తమ ఓటుతో సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, రాష్ట్ర అభివృద్ధికి, పేదల సంక్షేమానికి జగనన్నే మార్గం అని ప్రజలు గుర్తించారని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. పచ్చ పార్టీ నేతల మోసాలను ప్రజలకు తెలియజేయడం వైసీపీ కార్యకర్తల ధ్యేయంగా మారిందని, ఈ ఉద్యమాన్ని ప్రతి వార్డు, ప్రతి గడప దాకా విస్తరించేందుకు సన్నద్ధంగా ఉన్నామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో నందవరం మండలం ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు, మండల కార్యవర్గ సభ్యులు వెంకటేష్,మండల బిసి సెల్ అధ్యక్షులు చిన్న రాముడు,మండల యువజన విభాగ అధ్యక్షులు సూర్య ప్రకాష్ రెడ్డి, గంగవరం నాయకులు సర్పంచ్ శివన్న, జయరాముడు, నీలకంఠ రెడ్డి, దస్తగిరి, రామాంజిని, బీమన్న, వెంకట్రామిరెడ్డి, రాముడు, నరసింహులు, మారెప్ప, ఈశ్వర్ రెడ్డి, పెద్ద కొత్తిలి నరసింహులు, రాముడు, పరుశురాముడు, బలరాముడు, నాగేంద్ర, మౌలాలి, చిన్న రాముడు, చిన్న రామలింగడు, వీరేష్, చిన్న కొత్తిలి సోమన్న, హనుమంతు, మల్లయ్య, బద్రి,విజయ్,

వెంకటేష్, నగేష్, నరసింహులు, ఉరుకుందు, వీరేష్, సంజీవపురం నరసప్ప, ప్రసాధ, జోహారాపురం ఎంపీటీసీ విజయం మోహన్ రెడ్డి,రంగారెడ్డి, సంజీవ రెడ్డి, బాల రెడ్డి, కె. నరసింహులు, ఎ. నరసింహులు, శంకర్ రెడ్డి, ఎల్లారెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, కె రామచంద్ర, కె. వెంకటప్ప, వీరారెడ్డి, కె. రంగప్ప, ధర్మాపురం సుధాకర్,నాగలదీన్నె ప్రభాకర్, అతాఉల్ల ఇబ్రహీం పురం డీలర్ రాముడు, మాచాపురం సత్యన్న, గురుజాల సర్పంచ్ వీరాస్వామి, నరసింహారెడ్డి, జాన్, ఫోగుల నరసింహులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.బి

# ప్రజా డిమాండ్ గా మారిన దామోదరం సంజీవయ్య జిల్లా పేరు..... ప్రజల్లో విస్తృత ప్రచారం....

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



కర్నూల్ సెప్టెంబర్ 3 బుధవారం కర్నూల్ జిల్లాకు ప్రజల ముఖ్యమంత్రి రాజకీయాలకు విలువలు నేర్పిన ఆదర్శ రాజకీయనాయకుడు దామోదరం సంజీవయ్య గారి పేరును కర్నూల్ జిల్లాకు పెట్టాలని గత రెండువారాలుగా దామోదరం సంజీవయ్య జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటంలో భాగంగా నేడు కర్నూల్ జిల్లా కోర్ట్ ఆవరణలో వందలాది మంది న్యాయ వాదులతో దామోదరం సంజీవయ్యజిల్లాకు మద్దతుగా సంతకాలు సేకరించారు. కర్నూల్ బార్ అసోసియేషన్ నాయకులు శ్రీ హరినాథ్ చౌదరి ప్రధాన కార్యదర్శి కే. వెంకటేశ్వర్లను కలిసి విజ్ఞాపన పత్రం ఇవ్వడమైనది. ఈ సందర్భంగా న్యాయవాదులను ఉద్దేశించి దామోదరం సంజీవయ్య జిల్లా సాధన సమితి గౌరవధ్యక్షుడు నక్కలమిట్ట శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి దాసరి రామశేషయ్య కన్వీనర్ జె. వి కృష్ణయ్య గౌరవ సలహాదారు దామోదరం రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రజా భీష్టాన్ని మన్నించి ప్రభుత్వం రాజకీయాల్లో విలువలతో జీవించిన వ్యక్తి శ్రీ దామోదరం సంజీవయ్య గారి పేరు పెట్టి వారి పట్ల గౌరవాన్ని చాటుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో దామోదరం సంజీవయ్య జిల్లా సాధన సమితి నాయకులు %ఎతీ%. గోవర్ధన్ వర్మ పాల్గొన్నారు.

# టీ ఎస్ కుల్లూరు మరియు కే.తిమ్మాపురం గ్రామంలో- పొలం పిలుస్తోంది

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు సెప్టెంబర్ 3 బుధవారం**







టీఎస్ కుల్లూరు మరియు కే తిమ్మాపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడమైనది అందులో భాగంగా జిల్లా వనరుల కేంద్రం కర్నూలు నుండి సహాయ వ్యవసాయ సంచాలకులు వేదమని ,మరియు మండల వ్యవసాయ అధికారి శివశంకర్,వారు

సలహాలు మరియు సూచనలు చేస్తూ. పంటలలో మేలైన యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు సూచించారు ఇప్పుడు పరిస్థితుల్లో నానో యూరియా మరియు పొటాషియం నైట్రేట్ స్ప్రే చేసుకుంటే కాయలు పూత, మొగ్గ రాలిపోకుండా పంటను కాపాడుతుంది.

కషాయాల వైపు రైతులు మొగ్గు చూపాలి, ఎక్కువగా ఎరువులు మరియు పురుగు మందులు స్ప్రే చేయడం వలన వాతావరణ భూమి కాలుష్యం అవుతుంది తద్వారా దిగుబడి తగ్గే అవకాశం ఉంది. విఏఏ జ్యోతిర్మయి మరియు అజహార్.

ఏఈఓలు నరసింహులు, వినోద్, రసూల్ మరియు రైతులు పాల్గొన్నారు.మాదిరేపల్లి శివశంకర్మండల వ్యవసాయ అధికారి, ఎమ్మిగనూరు.

# భూ సమస్యలను సత్వరమే పరిష్కరించండి: జాయింట్ కలెక్టర్ నవ్య

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ సెప్టెంబర్ 3**



మండలంలోని భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కర్నూల్ జిల్లా జాయింట్ కలెక్టర్ బి.నవ్య అన్నారు. బుధవారం కర్నూల్ ఆర్డీఓ కిడారి సందీప్ కుమార్ తో కలిసి సి.బెళగల్ మండలంలో పర్యటించారు. ముందుగా సి.బెళగల్ గ్రామంలోని రైతు సేవా కేంద్రం నందు యూరియా నిల్వలను తనిఖీ చేశారు. మండలంలో యూరియా కొరత లేకుండా చూడాలని రైతు సేవా కేంద్రం సిబ్బందికి, వ్యవసాయ అధికారులకు సూచించారు. అనంతరం సర్వే నంబర్ 462 లో పండిస్తున్న పత్తి పంటలను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ ప్రతి పంట దిగుబడికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సి.బెళగల్ గ్రామస్తులు సి.బెళగల్ బస్టాండ్ ఆవరణంలో అక్రమంగా దుకాణాలు నిర్మించుకున్నారని, వాటిని తొలగించి ప్రయాణికుల కష్టాలు తీర్చాలని గ్రామస్తులు జాయింట్ కలెక్టర్కు తెలిపారు. అనంతరం గ్రామంలో పంపిణీ చేస్తున్న రేషన్ సరుకుల దుకాణాన్ని తనిఖీ చేసి సరుకుల పంపిణీ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం రేషన్ లబ్ధిదారులతో మాట్లాడుతూ ప్రతినెల సక్రమంగా రేషన్ పంపిణీ చేస్తున్నారా, ఏ ఏ సరుకులు పంపిణీ చేస్తున్నారని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని కిసాన్ మాల్ ను సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. కిసాన్ మాల్ లో రైతులు ఎరువులు తీసుకున్నప్పుడు కచ్చితంగా రైతు ఆధార్ నంబరు, రైతు ఖాతా నంబరు తీసుకుని ఎరువుల అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు రెవెన్యూ సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. గ్రామంలో అర్హత కలిగిన వ్యక్తులు ప్రభుత్వము అందించే ఉచిత ఇళ్ల స్థలాల కొరకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. అలాగే మండలంలోని ఉమ్మడి ఎల్పీఎం సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అనంతరం మండలంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక లోని దరఖాస్తులను, వాటి స్థితిగతులపై చర్చించారు. అనంతరం మండల ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. గ్రామాల

వారిగా జాయింట్ ఎల్పిఎం గురించి అధికారులను ఆరా తీశారు. అనంతరం మండల పరిధిలోని పి జి ఆర్ ఎస్ లోని నమోదైన ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని, అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి సందీప్ కుమార్, తహసిల్దార్ వెంకటలక్ష్మి, ఎంపీడీఓ రాణెమ్మ, డిప్యూటీ ఎంపీడీఓ మహేశ్వరి, మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్, ఎంపీపీ బొంతల మున్నెప్ప, రెవెన్యూ అధికారులు, వ్యవసాయ అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాలో ఉన్నటువంటి జీనియస్ గ్లోబల్ పాఠశాలలో విద్యార్థులకు విద్యను బోధించడానికి క్వాలిఫై టీచర్స్ ఏర్పాటు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




గోనెగండ్ల సెప్టెంబర్ 3 బుధవారం,,జిల్లా విద్యాశాఖ అధికారి DEO శ్యాముల్ పాల్ గారికి విద్యార్థి సంఘాలు గా ఫిర్యాదు,,,జిల్లాలో ఉన్న గోనెగండ్ల, నందవరం, మంత్రాలయం , సి.బెళగల్ గూడూరు, దేవనకొండ, జీనియస్ గ్లోబల్ పాఠశాలలపై తనిఖీ చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసిన విచారణ స్పెషల్ ఆఫీసర్లుగా ఆదోని మున్సిపల్ హై స్కూల్ హెచ్ఎం సిద్ధిక్ సార్ గారిని మరియు కడివేళ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సి ఈరన్న సార్ గారిని కమిటీగా పంపిన డీఈవో,,ఈరోజు గోనెగండ్ల, సి.బెళగల్ ,మంత్రాలయం, నందవరం మండలాల్లో ఉన్నటువంటి జీనియస్ గ్లోబల్ పాఠశాలను తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్స్ సిద్ధిక్ సార్ మరియు సి ఈరన్న సార్ గారు, తనిఖీ చేసిన పాఠశాలల రిపోర్ట్స్ ను జిల్లా విద్యాశాఖ అధికారి DEO గారికి అందజేస్తామని చెప్పిన విచారణ అధికారులు

# తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన - జెసి




**బేతంచర్ల : ఉత్తేజిత ప్రతినిధి**

బేతంచెర్ల పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్,బుధవారం ఆకస్మిక తనిఖీ చేసి రెవిన్యూ రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ శాఖకు సంబంధించిన భూ సమస్యల పరిష్కారానికి వచ్చే ప్రజలు,రైతుల సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరితగతిన ప రి ష్ క రి ం చా ల ని సూచించారు.ముఖ్యంగా అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్జీలు పెండింగ్ లేకుండా చూడాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చిన అర్జీలు పరిష్కరించే సమయంలో సంబంధిత అర్జీదారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలన్నారు.పిజిఆర్ఎస్ అర్జీలు ఎట్టి పరిస్థితులలోపెండింగ్ ఉండరాదన్నారు. మ్యుటేషన్ దరఖాస్తులు బియాండ్ఎస్ఎల్ఎ లోకి వెళ్లకుండా సంబంధిత వీఆర్వోలు ప్రత్యేక శ్రద్ధ చూపి పెండింగ్ లోఉన్న దరఖాస్తులు నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు.కుల ధ్రువీకరణ పత్రాల కోసం వచ్చిన దరఖాస్తులు ఎలా క్లియర్ చేస్తున్నారని వీఆర్వో,ఆర్ఐ లాగిన్ లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అంశాలకు సంబంధించిన పలు రికార్డులను జాయింట్ కలెక్టర్ పరిశీలించి తహసిల్దార్ సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలోఆర్డీఓ నరసింహులు, తహసిల్దార్ నాగమణి,డిప్యూటీ తాసిల్దార్ మారుతి,ఆర్ఐ హేమంత్ రెడ్డి,విఆర్ఓలు, పాల్గొన్నారు.

**అన్నదాత సుఖీభవ పథకానికి వచ్చిన అర్జీలు వెంటనే పరిష్కరించాలి**

**పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించాలి**

**కుల ధ్రువీకరణ పత్రాల అర్జీలు త్వరగా పరిష్కరించాలి**

# ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలిగా కోట్ల.మహాలక్ష్మి ఎన్నిక హర్షం

**బేతంచర్ల :ఉత్తేజిత ప్రతినిధి:**



బేతంచర్ల పట్టణానికి చెందిన ఆశా వర్కర్ కోట్ల.మహాలక్ష్మిని గత నెల 30, 31వ తేదీలలో కడప నగరంలో జరిగిన ఆశా వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) మూడవ రాష్ట్ర మహాసభలలో రాష్ట్ర సమితి సభ్యురాలుగా ఎన్నిక అవటం పట్ల ఏఐటియుసి మండల కార్యదర్శి తాలూకా తిరుమలేష్, ఆశ వర్కర్లు వెంకటలక్ష్మి,పుష్పావతి, నాగేంద్రమ్మ, రమాదేవి, రామాంజనమ్మ, సిపిఐ మండల కార్యదర్శి భార్గవ్, సహాయ కార్యదర్శి డి.దస్తగిరి, పట్టణ కార్యదర్శి పి.నాగరాజు,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ లో హర్షం వ్యక్తం చేశారు ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర సమితికి ఎన్నికైన సందర్భంగా ఏఐటియుసి రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు

# ఘూంట మఠం వినాయకుని వద్ద అన్నదాన కార్యక్రమం







**ఉత్తేజిత (శ్రీశైలం ప్రతినిధి)**

సెప్టెంబర్ 3వ తేదీనప్రముఖ పుణ్యక్షేత్రమైనటువంటి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వాముల వారి శ్రీశైల దేవస్థానంలో గంటా మఠం వినాయకుని వద్ద తొమ్మిది రోజుల అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో 1500 మందికి గంటా మఠం యూత్. ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందిఈ అన్నదాన కార్యక్రమానికి సుండిపెంట అక్కమ్మ కూతురు మల్లేశ్వరి 100 కేజీల బియ్యం ఇచ్చిన దాత

# టీటీడీకి విద్యుత్ బస్సు విరాళం

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, సెప్టెంబర్ 03.**



టీడీకి బుధవారం ఉదయం విద్యుత్ బస్సు విరాళంగా అందింది. చెన్నైకి చెందిన స్విచ్ మొబిలిటీ ఆటోమోటివ్ లిమిటెడ్ సిఈవో శ్రీ గణేష్ మణి, చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ శ్రీ వెంకటరమణ్ రూ.1.33 కోట్ల విలువైన విద్యుత్ బస్సును అందజేశారు. ఈ మేరకు శ్రీవారి ఆలయం ఎదుట వాహనం తాళాలను అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ పేష్కార్ శ్రీ రామక్రిష్ణ, తిరుమల డిఐ శ్రీ వెంకటాద్రి నాయుడు పాల్గొన్నారు.



## శ్రీ నారాపుర వేంకటేశ్వర ఆలయంలో శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, సెప్టెంబర్ 03.**

కడప జిల్లా జమ్మలమడుగులోని శ్రీ నారాపుర శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ చేపట్టారు. ఇందులో భాగంగా ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి, యాగశాలలో పుణ్యాహవచనం, కుంభ ఆరాధన, ప్రధాన హోమములు జరిగాయి.అనంతరం యాగశాలలో పవిత్రమాలలకు ఉపచారాలు నిర్వహించి ప్రదక్షిణగా సన్నిధికి వేంచేపు చేశారు. మూలవర్తకు, ఉత్సవర్లకు, విష్వక్సేన, ద్వారపాలకులు, భాష్యకార్లు, గరుడాళ్వార్, బలిపీఠం ధ్వజస్తంభం, ప్రధాన కుంభానికి, పరివార దేవతలకు పవిత్రాలు సమర్పించారు. ధ్వారాతోరణ ధ్వజకుంభ ఆరాధన, పవిత్ర హోమాలు, నివేదన, బలిహరన, శాత్తుమొర, ప్రసాద గోష్టి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో శ్రీ ప్రశాంతి, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఇంటి స్థలాల కొరకు దరఖాస్తు చేసుకోండి: తహసిల్దార్ వెంకటలక్ష్మి

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ సెప్టెంబర్ 3**



సి.బెళగల్ మండలంలోని ఇల్లు లేని నిరుపేదలందరూ ఇంటి స్థలాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని సి.బెళగల్ తహసిల్దార్ వెంకటలక్ష్మి అన్నారు.ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఎలాంటి గృహ నిర్మాణం, ఇల్లు, స్థలం లబ్ధి పొందని వారికి ప్రభుత్వం ఇంటి స్థలం మంజూరు చేయడానికి అవకాశం కల్పించిందని, కావున ఇంటి స్థలాల కొరకు దరఖాస్తు చేసుకోవాల్సిన వారు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో మీ గ్రామంలోని గ్రామ సచివాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని ఆమె తెలిపారు. కావున ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

మాట్లాడుతున్న తహసిల్దార్ వెంకటలక్ష్మి

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి. కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, సెప్టెంబర్ 03.**



ప్రతి ఒక్కరూ తమ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం 30 వ వార్డులోని రిజర్వాయర్ కాలనీ, ఆయుర్వేదిక్ హాస్పిటల్, స్విమ్స్ కూడలి ప్రాంతాల్లో అధికారులతో కలసి పారిశు ద్ధ్య పనులను పరిశీలించారు. నిత్యం.చెత్త సేకరణకు వాహనాలు వస్తున్నాయా? తదితర విషయాలను నివాసం ఉంటున్న వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చాలా మంది తమ ఇండ్లలోని చెత్తను బయట పడేసి బాధ్యత లేకుండా ఉంటున్నారని అన్నారు. ప్రతి రోజూ మీ ఇంటి వద్దకు వచ్చే తమ వాహనాలు, సిబ్బందికి చెత్త అందించి నగర శుభ్రతకు సహకరించాలని అన్నారు. అలాగే కాలువల్లో చెత్త వేయడం వలన అవి బ్లాక్ అయ్యి రోడ్లపైకి నీరు వచ్చి ప్రజలకు ఇబ్బంది అవుతోందని అన్నారు. ఆయుర్వేద హాస్పిటల్ వ్యర్థాలు కాలువల్లో వేయొద్దని సిబ్బందికి సూచించారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు మధు, శిల్ప, ఏ సి పి మధు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

## నిరంతరం కృషి చేస్తే విద్యార్థులు ఏదైనా సాధించవచ్చు

**బేతంచర్ల : ఉత్తేజిత ప్రతినిధి :**




జీవితంలోఉన్నత స్థాయిని చేరుకోవాలంటే విద్యార్థులు నిరంతరం కృషి చేస్తే ఏదైనా సాధించవచ్చు అని ప్రముఖ సైకాలజిస్ట్ డా.జ్యోతిర్మయి అన్నారు.బుధవారం బేతంచెర్ల పట్టణ సమీపంలోని బనగానపల్లె రహదారిలో గల కెజిబివి పాఠశాల విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం,ఉద్యోగ మార్గదర్శకత పై అవగాహన కల్పించారు.వారు మాట్లాడుతూ నేటి సమాజంలోచదువు లేకపోతే విలువలు ఉండవని తెలిపారు.బాలికల చదువు కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పట్టుదలతో క్రమ శిక్షణతో నిరంతరం కృషి చేస్తే అనుకున్నాది సాధించవచ్చునని తెలిపారు. బాగా చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తల్లిదండ్రుల కళలను సాకారం చేయాలని తెలిపారు.కార్యక్రమంలోప్రిన్సిపాల్ అభిధా బేగం,ఉపాధ్యాయులు గీత,శ్రీదేవి,వెంకట లక్ష్మీ,సెట్కూరు సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదాతకు వైయస్ఆర్సీపీ అండగా

**యూరియా కొరతపై ఈ నెల 09వ తేదీన రైతులతో కలిసి ఆత్మకూరు ఆర్డఓకు వినతిపత్రం**

**సమన్వయకర్త డా"సుదీర్ దారాలి**

**యూరియా లేక రైతులు ఇబ్బందులు పడుతుంటే కూటమి ప్రభుత్వం ఏమి చేస్తుంది**

**చంద్రబాబు రైతులను గాలికి వదిలేసారు**

**వైఎస్ఆర్సీపీ నందికొట్కూరు సమన్వయ కర్త డా"సుధీర్ దారా**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూర్ సెప్టెంబర్ 3**



అన్నదాతలు యూరియా లేక ఇబ్బందులు పడుతుంటే చంద్రబాబు ప్రభుత్వం ఏమి చేస్తుంది అన్నదాతకు అండగా వైసిపి ఎల్లప్పుడూ ఉంటుందని వైఎస్ఆర్సీపీ పార్టీ నందికొట్కూరు సమన్వయ కర్త డా"సుధీర్ దారా అన్నారు...నందికొట్కూరు పట్టణంలోని సుధీర్ దారా స్వగృహంలో ఏర్పాటు చేసిన పత్రిక మరియు మీడియా సమావేశంలో చంద్రబాబు వైఫల్యాలు, చంద్రబాబు చేసిన సూపర్ సిక్స్ పథకాలపై,రైతులు యూరియా సంచుల కోసం ఎంత ఇబ్బందులను తెలియ జేసారు... రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది కానీ చంద్రబాబు మాత్రం రైతులకు గాలికి వదిలేసారరు... మా జగన్మోహన్ రెడ్డి పాలనలో రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉన్న పార్టీ మా వైఎస్ఆర్సీపీ పార్టీ అని.రైతులు ప్రతి పంటలకు మద్దతు ధర కల్పించిన ఏకైక పార్టీ మా వైసీపీ పార్టీ అని అన్నారు. అలాంటిది చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక రైతులకు ఒక్క సంచి కూడా యూరియా ఇవ్వలేదు...ఇంకా రైతులకు గిట్టుబాటు ధరలు ఏమి ఇస్తుంది...రైతులకు సబ్సిడీలు ఎక్కడికి పోయాయ్ణి

ఇలా చంద్రబాబు ప్రతి రైతును మోసం చేస్తూ వస్తున్నారని కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు డా"సుద్దీర్ దారాఇప్పటికైనా ఈ చంద్రబాబు ప్రభుత్వం స్పందించి రైతలకు యూరియా కొరత లేకుండా చేయాలని లేకపోతే మా వైఎస్ఆర్సీపీ పార్టీ రైతుల పక్షాన పోరాడుతుందని హెచ్చరించారు...ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ పార్టీ మండల కన్వీనర్లు ,నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## యువకుడు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు సెప్టెంబర్ 3**



యువకుడు రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి బ్రాహ్మణ కొట్టుకూరు సమీపంలో 340 జాతీయ రహదారిపై ఓ యువకుడు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. విషయం తెలుసుకున్న బ్రాహ్మణ కొట్కూరు ఎస్సై తిరుపలు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా స్థానికులు తెలిపిన వివరాల మేరకు వివరాలు సేకరించగా మృతుడు ఎస్ మహమ్మద్ బాషా కర్నూలు పట్టణంలోని భూపాల్ నగర్ నుంచి గ్రామాలకు వస్తూ వస్తున్నట్లు తెలిసిందన్నారు.

## రైతులు యూరియా పంపిణీ చేస్తాం

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూర్ సెప్టెంబర్ 3**



రైతులు అధైర్య పడొద్దు యూరియాను 13వ తేదీ తర్వాత రైతులకు అందేందుకు మా వంతు కృషి చేస్తామని మండల వ్యవసాయ అధికారి షేక్షావలి బుధవారం మీడియాకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లాకు నాలుగో తేదీ నుంచి వరుసగా పది రోజుల వ్యవధిలో యూరియా ఎరువులు 9300 టన్నులు వస్తుంది. ఈ ప్రకారంగా మార్క్ ఫెడ్ కి 6120 టన్నులు ప్రైవేటు డీలర్లకు 3180 టన్నులు మొత్తము నంద్యాల జిల్లాకు 9300 టన్నులు రేపటి నుంచి సెప్టెంబర్13వ తేదీ లోపల యూరియా వస్తుంది. కావున రైతు సోదరులు అధైర్య పడవద్దు సకాలంలోనే మనకు రావాల్సిన యూరియా

మొత్తం రైతు సేవా కేంద్రాల ద్వారా సొసైటీల ద్వారా రైతులకు అందుతుందని పేర్కొన్నారు.

## చైనా రక్షణ పాటవ ప్రదర్శన

బీజింగ్: చైనా మరోమారు తన సైనిక పాటవాన్ని ప్రదర్శించింది. తియాన్మెన్ స్క్వేర్ వేదికగా ఏర్పాటు చేసిన సైనిక బలాన్ని ప్రపంచదేశాలు వీక్షించేలా చేసింది. రష్యా అధ్యక్షుడు పుతిన్ లాంటి వారు పాల్గొనడం విశేషం. అమెరికా సుంకాల బెదిరింపుల వేళ.. చైనా అధ్యక్షుడు షీ జిన్పింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచం ముందు రెండు ఆప్షన్లు మాత్రమే ఉన్నాయని అన్నారు. శాంతా-యుద్ధమా, చర్చలా-ఘర్షణా.. ఏం కావాలో తేల్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందని వ్యాఖ్యానించారు. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్ పై విజయం సాధించి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చైనా ఆయుధ ప్రదర్శన ఏర్పాటు-చేసింది. ఈక్రమంలో తొలిసారి అధునాతన యుద్ధ విమానాలు, క్షిపణులు, ఎలక్ట్రానిక్ యుద్ధ సామగ్రిని ప్రదర్శించింది. ఈ కార్యక్రమానికి 26

దేశాల నేతలు హాజరయ్యారు. ప్రతిష్ఠాత్మక తియానన్మేన్ స్క్వేర్ ఇందుకు వేదికైంది. దీనిని ఉద్దేశించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విమర్శలు గుప్పించారు. జిన్పింగ్తో పాటు- ఇందులో పాల్గొన్న రష్యా అధ్యక్షుడు పుతిన్ , ఉత్తరకొరియా నాయకుడు కిమ్జోంగ్ ఉన్ గురించి ట్రంప్ మాట్లాడుతూ.. ఈ ముగ్గురు యూఎస్కు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. రెండో ప్రపంచయుద్ధంలో చైనా కోసం పోరాడిన అమెరికన్ సైనికుల త్యాగాలను గుర్తించాలన్నారు. యుద్ధం నేపథ్యంలో చైనాకు మద్దతిచ్చి, ప్రాణత్యాగం చేసిన అమెరికన్ సైనికులను జిన్పింగ్ గుర్తిస్తారా.. లేదా..? అనేది పెద్ద ప్రశ్న అని ట్రంప్ అన్నారు. ఈ తరుణంలో జిన్పింగ్ నుంచి స్పందన వచ్చింది. దేశం సైనిక సామర్థ్యాలను మరింత పెంచుతామని ఈసందర్భంగా చైనా అధ్యక్షుడు ప్రతిజ్ఞ చేశారు. దేశ ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమత్వాన్ని రక్షించడంలో సైనికులు కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. ఈసందర్భంగా తైవాన్ను పరోక్షంగా ప్రస్తావించారు. అది తమ దేశంలో భాగమని బీజింగ్ ఎప్పటినుంచో వాదిస్తోంది. ప్రస్తుతం అక్కడ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వం అధికారంలో ఉంది. ఇక, ఈ కార్యక్రమంలో చైనాలో భారత రాయబారి ప్రదీప్ కుమార్ రావత్ హాజరయ్యారు. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీ, మాల్దీవులు అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు పాల్గొన్నారు.

# అవినీతి కారణంగా బిఆర్ఎస్ అంతర్ధానం !

బిఆర్ఎస్లో అవినీతి ఉందని, పాలనను అడ్డంపెట్టుకుని అందరూ బాగా సంపాదించారని కవిత వ్యాఖ్యల వల్ల మరింత స్పష్టం అయ్యింది. హరీష్ రావు, సంతోష్ రావులు బాగా సంపాదించారని కవితే స్వయంగా ఆరోపిస్తున్నారు. వారే మీడియాను ఆడిస్తున్నారని కూడా చెప్పారు. కెసిఆర్ కుటుంబాన్ని విచ్ఛిన్నం చేయడమే వారి లక్ష్యం అని కూడా ఆమె చెప్పారు. మొత్తంగా ఇదంతా బిఆర్ఎస్లో అంతర్గత సమస్యలకు కారణంగా చూడాలి. అన్నింటికీ మించి కెసిఆర్ కేవలం ఫామ్హౌజ్కే పరిమితంకావడం, అధికారం పోగానే ప్రజల్లోకి రాకపోవడం వల్ల పార్టీ పతనానికి చేరిందని చెప్పాలి. అధికారం ఉండగా అవినీతిలో మునిగారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను కాలరాశారు. అధికారం, డబ్బుతో విర్రవీగారు. తాను అచేతనంగా మారడంతో సమస్యలు వస్తున్నాయని ఇప్పుడు కెసిఆర్ గుర్తించడం లేదు. తాను కట్టిన కాళేశ్వరం సకల సమస్యలకు సమాధానమని చెప్పిన నేత, దానిని ఎదుర్కొనేందుకు ముందుకు రాలేదు. అసెంబ్లీకి ముఖం చాటేశారు. ఇదంతా కేవలం ఏడాదిన్నరలో పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయే దశకు చేరుకోవడానికి కేవలం కెసిఆర్ స్వయంకృతం తప్ప మరోటి కాదు. నాయకుడు అన్న వాడు ఎప్పుడూ ఉత్సాహంగా ముందుకు సాగాలి. అవినీతిని ఎదుర్కోవాలి. అధికారం ఉంటే అనుభవించమే కాదు...అవమానాలు వచ్చినా ధైర్యంగా నిలబడాలి. అప్పుడే నేతగా ప్రజలు గుర్తిస్తారు. కవిత వ్యవహారంతోఇప్పుడు బిఆర్ఎస్ అవినీతి పతాక స్థాయిలో కనిపిస్తోంది. అనేక పథకాల ద్వారా పార్టీలో ఉన్నవారు ఎంతగా సంపాదించారో ప్రజలకు అర్థం అయ్యింది. ప్రాంతీయ పార్టీలు అన్నీ తట్టుకుని నిలబడగలగాలంటే నేత అన్నవాడు గట్టిగా ఉండాలి. కానీ కెసిఆర్ తనకు నచ్చిన విధంగా ఉంటూ వచ్చాడు. అధికారం ఉన్నప్పుడు నడిచింది. కానీ ఇప్పుడు నడవదు. అందుకే బిఆర్ఎస్ మనుగడ అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా మూడు దశాబ్దాల క్రితం ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబునాయుడు ఇంకా అదే ఉత్సాహంతో ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తనను జైలులో వేసినా గట్టిగా నిలబడి కొట్లాడాడు. పార్టీలో కార్యకర్తలకు, నేతలకు ధైర్యం ఇచ్చాడు. తరిగి పార్టీని అధికారంలోకి తీసుకుని వచ్చే వరకు విశ్రమించలేదు. ఇది చంద్రబాబు పట్టుదలకు తార్కాణంగా చూడాలి. చంద్రబాబుతో పోలిస్తే వయసులో చిన్నవాడైనా కెసిఆర్ అంతగా ఏనాడూ నిలబడలేకపోయారు. ఇకపోతే ప్రాంతీయ పార్టీలు కేంద్రంలో ఏ పార్టీతో సంబంధాలు పెట్టుకున్నాయన్నది ప్రధానం కాదు. అవసరార్థం అది కామన్గా జరుగుతూనే ఉంటుంది. కాదనుకుంటే వదిలేస్తుంటారు. చంద్రబాబులాగా కరుణానిధి, మమతా బెనర్జీ, జయలలిత కూడా బీజేపీతో నూ కాంగ్రెస్ తోనూ సంబంధాలు ఏర్పర్చుకున్నవారే. అయినా వారు తమ అస్తిత్వాన్ని పణంగా పెట్టి రాజకీయం నెరప లేదు. వారు ప్రజల్లో ఉంటూనే రాజకీయం చేశారు. ఏది జరిగినా ఓటమిని అంత సులభంగా అంగీకరించే వారు కారు. పట్టుబట్టి మళ్లీ గెలవడానికి సర్వశక్తులు ఒడ్డేవారు. ఆ తెగువ కేసీఆర్లో కనిపించడం లేదు. ప్రజలకు అసవరమైతే వారే ఓటేస్తారని భావించే రకంగా కెసిఆర్ ఉంటున్నారు. అందుకే ఆయన పార్టీ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడ్డ లక్ష్యాలకు, ఆశయాలకూ దూరం కావడంతో పాటు, కెసిఆర్ నేల విడిచి సాము చేయడం వల్ల పార్టీ ఈ దుస్థితిని ఎదుర్కొంటుందన్నది ముమ్మాటికి నిజం. కవితను బయటకు పంపడం ద్వారా ఓ రకంగా పార్టీకి మరిన్ని సంక్షోభాలు తెచ్చుకున్న ట్లుగానే గుర్తించాలి. అలాగే పార్టీ అవినీతి పాలన చేసిందన్న వాదనకు కవిత వ్యాఖ్యలు బలం చేకూర్చాయి. హరీష్ రావు, సంతోష్లపై అవినీతి మరకలు వేసినా అవి నేరుగా కెసిఆర్కే తాకాయని గుర్తించాలి. ప్రాంతీయ నాయకులకున్న స్థిరత్వం, లక్ష్యశుద్ధి, ప్రజాస్వామ్య స్ఫూర్తి కేసీఆర్ దగ్గర లేకపోవడం కూడా ఇందుకు కారణంగా చూడాలి. అధికారం వస్తే అనుభవించడ లేకుంటే వదిలేయడం అన్న తార్కిక ధోరణిలో కెసిఆర్ ఉండడం కూడా పార్టీ పతనానికి కారణంగా చూడాలి. తెలంగాణ ప్రజల్లో, ముఖ్యంగా సామాజికంగా బలహీనవర్గాల్లో ఆకాంక్షలు పెరిగిపోయిన క్రమంలో జయశంకర్, కోదండరాం వంటి అనేక మంది నేతలు నిర్మించిన ఉద్యమం ఆయన రాజకీయంగా బలపడేం దుకు తోడ్పడింది. కానీ దానిని ఆయన గుర్తించలేదు. జయశంకర్ సార్ ఎన్ని అవమానాలు ఎదురైనా ఓర్మితో భరించారు. ఇక కోదండరామ్తో పాటు అనేకమంది ఉద్యమకారులను కెసిఆర్ మెడపట్టి గెంటేశారు. అసోంలో అస్సాం గణపరిషత్ కూడా ఇలాగే పతనం అయ్యింది. ప్రాంతీయ పార్టీల్లో వారసులు ఉండడం, తండ్రి తరవాత వారు పెత్తనం చేయడం సహజం. మమతా బెనర్జికి కూడా మేనల్లుడు వారసుడిలా వెన్నంటి ఉన్నారు. కాని ఆ పార్టీలేవీ వారసుల మూలంగా అంతర్గత సంక్షోభంలో చిక్కుకోలేదు. ములాయం, లాలూప్రసాద్, కరుణానిధి, శిబూ సోరెన్ల వారసులే ఆ తర్వాత ముఖ్యమంత్రులయ్యారు. పైగా వారి బంధువులు కూడా పార్టీల్లో, పదవుల్లో కీలక స్థానాలు పోషించారు. జయలలిత ఉన్నప్పుడు నెచ్చెలి శశికళ పెత్తనం చేశారు. కానీ పార్టీని దెబ్బతీయలేదు. కాంగ్రెస్లో కూడా రాహుల్, ప్రియాంక ఎంత సన్నిహితంగా, ఎవరి బాధ్యతలు వారు నెరవేరుస్తూ, అధికారం కోసం చెమటోడుస్తున్నారు. కానీ బీఆర్ఎస్ కుటుంబసభ్యుల వల్ల దెబ్బతింటున్నదని గట్టిగా చెప్పానికి కవిత సస్పెన్షన్ కారణంగా చూడాలి. కేసీఆర్ పార్టీని గాలికి వదిలేయడం, ప్రజల్లోకి రాకపోవడం, చుట్కోటరీల ప్రభావానికి లోను కావడం వల్ల కవితను దూరం చేసుకోవడంతో పాటు, ఇంటిగుట్టును రోడ్డున పడేసుకున్నారు. కెసిఆర్ అప్రమత్తంగా, జాగ్రత్తగా లేకపోవడం వల్ల, సరైన మార్గదర్శకత్వం అందించపోవడం వల్ల, ఎవరి పాత్ర ఏంటన్నది నిర్దేశించకపోవడం వల్ల ఇప్పుడు కోలుకోలేని దెబ్బతిన్నారనే చెప్పాలి. కెసిఆర్ విషయాన్ని గ్రహించరు...ఎవరైనా ఏమైనా చెబితే అర్థం చేసుకోరు. దేశ రాజకీయాల్లో చక్రం తిప్పగలనని ఆశించిన కెసిఆర్ అలా ప్రచారం చేసుకున్న తీరు కూడా ఆయనలోని నాయకత్వ లోపాన్ని ఎత్తి చూపింది. ఫాంహౌజ్లో ఉంటూ పూర్తిగా జాతీయ రాజకీయాలపై దృష్టి సారించడం సాధ్యం కాదని తెలుసుకోలేదు. ఇంటిని చక్కదిద్దుకోలేక ఇప్పుడు ప్రజల్లో అభాసు పాలయ్యారు. ఇంటిగుట్టును బయటపెట్టుకున్నారు. కాళేశ్వరం తదితర ప్రాజెక్టుల్లో అవినీతిపై విచారణ జరుగుతున్న వేళ దానిని ఎదుర్కోవడంలో పూర్తిగా విఫలం కావడం కూడా కెసిఆర్ నాయకత్వ లోపానికి నిదర్శనంగా చూడాలి.

# షాంఘై సదస్సులో దౌత్య విజయం !



షాంఘై సదస్సు ఎలా ఉన్నా దాని ఫలితాలు మాత్రం ఇండియా కోరుకున్నట్లుగానే కనిపిస్తున్నాయి. ప్రధానంగా పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌కు కొంత అవమానకర పరిస్తితి తలెత్తింది. అలాగే ట్రంప్‌కు చురకు అంటించేలా మోడీ, జిన్‌పింగ్,పుతిన్‌లతో స్వేచ్ఛగా కలియతిరుగుతూ కనిపించారు. ఓ రకంగా భారత్, చైనాల మధ్య పెద్దగా సంబంధాలు లేవు. ఈ క్రమంలో తాజా సదస్సు ఓరకంగా ట్రంప్‌కు చెక్ పెట్టేలా ఉందనే భావించాలి. సుంకాలతో రెచ్చిపోతున్న ట్రంప్‌కు ఇది మింగుడు పడని వ్యవహారంగా చూడాలి. అలాగే ట్రంప్ వ్యతిరేక వర్గం కూడా ఈ సదస్సు ద్వారా అమెరికాకు తీవ్రనష్టం కలిగించే వ్యవహారంగా భావిస్తోంది. ఇదే అదనుగా కొందరు అప్పుడే విమర్శలు మొదలు పెట్టారు. ట్రంప్ భారీ సుంకాల మోతల దశలో చైనా వేదికగా సాగిన షాంఘై భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇకపోతే పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ సమక్షంలోనే షాంఘై సదస్సు వేదికపై భారతదేశానికి అత్యంత కీలకమైన దౌత్య విజయం దక్కింది. భారత్‌లోని కశ్మీర్‌లో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ షాంఘై సహకార శిఖరాగ్ర సదస్సు సంయుక్త తీర్మానంలో స్పందన వెలువడింది. ఇతర అంతర్జాతీయ విషయాలతో పాటు ఈ ఉగ్రదాడిని ప్రస్తావించిన షాంఘై సదస్సు విషయంలో భారతదేశానికి పూర్తి సంఘీభావం, సంపూర్ణ సహకారం ఉంటుందని ప్రకటించింది. రెండు నెలల క్రితం క్వింగ్డావో షాంఘైసదస్సులో తమ పట్టు నెగ్గకపోవడంతో వాకౌట్‌కు దిగిన భారత్ ఇప్పుడు తన పంతం నెగ్గించుకుంది. ఏప్రిల్ 22వ తేదీన పహల్గామ్ ఉగ్రదాడిని సభ్యదేశాలన్ని ఖండిస్తున్నాయని తీర్మానంలో తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. ఇటువంటి ఉగ్రదాడులకు ప్రేరకులు పాత్రధారులు సూత్రధారులు ఎవరైనా సరైన శిక్షలకు విచారణకు అర్హులు, వారికి తగు శిక్ష పడాల్సిందే అని తెలిపారు. ఉగ్రవాదం వేర్పాటువాదం, తీవ్రవాదం పట్ల ఎటువంటి ఉపేక్ష తగదు. ఏ దేశం కూడా ఉగ్రవాద స్థావరాలకు వేదికలు కారాదు. ఈ క్రమంలో ఎక్కడైనా ప్రయత్నాలు జరిగితే అటువంటి చర్యలను ఆయా దేశాల ప్రభుత్వాలు మొగ్గలోనే తుడిచిపెట్టాల్సి ఉంటుందని ప్రకటించారు. ఉగ్రవాదానికి ఊతం ఇస్తోన్న దేశాలను కూడా ఉగ్రవాద దేశాలుగా ప్రకటించాల్సి ఉందనే భారత్ వాదనకు షాంఘై సదస్సు మద్దతు పలికింది. ఉగ్రవాదం ఏ రూపంలో ఏ కోణంలో ఉన్నా అది గర్హనీయం అవుతుంది. ఉగ్రవాద నిర్మూలనలో ద్వంద్వ ప్రమాణాలు, సాకులు వెతకడం కుదరదు. కేవలం ఈ జటిల సమస్య పరిష్కారమే లక్షంగా అంతర్జాతీయ సమాజం కలిసికట్టుగా సాగాల్సి ఉందని ఈ సదస్సు ద్వారా పిలుపు నిచ్చారు. ఇది ఓ రకంగా పాక్‌కు చెంపదెబ్బగా భావించాలి. అలాగే పాక్‌ను సమర్థించిన చైనాకు కూడా ఓ హెచ్చరికగా చూడాలి. మొత్తంగా ఈ రెండు విషయాల్లో భారత్ ఓ రకంగా దౌత్య విజజయం సాధించిందనే చెప్పాలి. ఎందుకంటే అంతకు ముందు రెండు నెలల క్రితం చైనాలోని క్వింగ్డావోలో జరిగిన షాంఘై సదస్సులో ఇటువంటి ప్రకటన లేకపోవడంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వాకౌట్ జరిపారు. ఇప్పుడు షాంఘై సదస్సు ద్వారానే భారత్ వాదనకు బలం చేకూరింది. షాంఘై వేదిక పై ప్రసంగించిన ప్రధాని మోడీ ఉగ్రవాదం అణచివేతలో శషభిషలు వద్దు, దాటివేతలు, ద్వంద్వ ప్రమాణాలు పనికి రావని తేల్చిచెప్పారు. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పేలవ హాజరీ, చైనా అధినేత జిన్‌పింగ్, రష్యా అధినేత పుతిన్ ఇతర దేశాల అధినేతలతో జరిగిన వార్షిక సదస్సులో ప్రధాని మాట్లాడుతూ ఉగ్రవాదంపై పోరు, కలిసికట్టు- పోరు మానవీయ కోణంలో జరిపే విద్యుక్త ధర్మంగా గుర్తు చేశారు. పాకిస్థాన్‌కు, ఉగ్రవాదానికి మద్దతు ఇస్తోన్న ఇతరులకు ప్రధాని మోడీ ఈ వేదిక నుంచి నిర్ధిష్ట హెచ్చరికలు చేశారని గుర్తించాలి. ఇకపోతే ఉగ్రవాదాన్ని భారత్ తిప్పికొడుతుంది. ఈ క్రమంలోనే భారత్ మే 10వ తేదీన ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించింది. ఇతర దేశంలోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసిందని గుర్తు చేశారు. ఇక్కడ మిత్రదేశాల కలయికతో సాగే ఎస్‌సిఒ అంటే సెక్యూరిటీ, కనెక్టివిటి ఆపర్చునిటి అని భద్రతా అనుసంధాన సమాన అవకాశాల వేదిక ఇది కావాలని పిలుపు ఇచ్చారు. ఎస్‌సిఒ మరింత కీలక శక్తి కావల్సి ఉంది. ఇక్కడ నుంచి ప్రాంతీయ సహకారానికి, ప్రపంచ శాంతి సుస్థిరత భద్రతలకు సరైన పిలుపు వెలువడాల్సి ఉందన్నారు. ఎస్‌సిఒ నుంచి నాగరికతల పరిరక్షణ వేదిక కూడా ఏర్పాటు కావల్సి ఉందని పిలుపు నిచ్చారు. ఇకపోతే చైనాలోనే జరిగిన ఈ వేదిక ద్వారా ప్రధాని మోడీ చైనా ప్రతిపాదిత బెల్ట్ రోడ్ ఇన్షియేటివ్ పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఇతర దేశాల సార్వభౌమాధికారం, సమగ్రత, ప్రాదేశికతకు సవాలు విసిరే నిర్మాణాల పరస్పరం విశ్వాసం కోల్పోయే స్థితిక తీసుకువస్తాయని హెచ్చరించారు. ఈ దశలో ఆయన పాక్, చైనాలను కలిపి విమర్శించారు. ప్రధాని మోడీ తమ ప్రసంగంలో భారతదేశ ప్రగతి ప్రస్థానం వివరించారు. రిఫార్మ్ పర్ఫాం, ట్రాన్స్‌ఫామ్ ఆర్‌పిటితో కదులుతున్నామని, దీనిని ఈ వేదిక ద్వారా ప్రపంచానికి తెలియచేస్తానని వివరించారు. మొత్తంగా ప్రత్యక్షంగా పాకిస్థాన్‌కు, పరోక్షంగా ట్రంప్‌కు షాంఘై సదస్సు ద్వారా భారత్ గట్టి సమాధానం ఇచ్చినట్లుగా భావిస్తున్నారు. ఇది మన దౌత్య విజయంగా కూడా చూడాలి. అలాగే మన వ్యవహారాలు ఎలా ఉన్నా కలసి నాడవాలని చైనాకు కూడా సూచించారు. రష్యాతో తమ బంధం విడదీయరానిదని తేల్చి చెప్పారు. ట్రంప్ విధిస్తున్న సుంకాలను కలసికట్టుగా ఎదుర్కొనే అవకాశాలను పరోక్షంగా షాంఘై సదస్సు ప్రపంచానిక తెలిపింది. మిగతా దేశాలు కలిసి నడిస్తే నీ పెత్తనం సాగదన్న హెచ్చరికను తెలిపారు. అందుకే ట్రంప్ వ్యతిరేకులు దీనిని అప్పుడే ప్రస్తావిస్తూ రావడం గమనార్హం.

# సవాళ్లు ఎదురైనా..
## భారత్ 7.8 శాతం వృద్ధి రేటు

**పరోక్షంగా అమెరికాసుంకాలపై ఘాటు వ్యాఖ్యలు**

**సెమికాన్ ఇండియా సదస్సులో ప్రధాని మోడీ**




న్యూఢిల్లీ: ఎన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని.. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందని ప్రధాని మోడీ అన్నారు. దిల్లీలోని యశోభూమిలో నిర్వహించిన సెమికాన్ ఇండియా 2025 సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా విధిస్తున్న సుంకాలను ఉద్దేశిస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇతరుల ఆర్థికస్వార్థం వల్ల ప్రపంచ పరిస్థితుల్లో అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత్ మాత్రం స్థిరంగా అభివృద్ధి వైపు ముందడుగు వేస్తోందన్నారు. ప్రపంచంలోని వివిధ కంపెనీలు మేకిన్ ఇండియా కోసం భారత్‌కు రావాలని.. ప్రపంచం కోసం తయారీలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సెమీకాన్ ఇండియా 2025 సదస్సులో 40 దేశాల ప్రతినిధులు పాల్గొనడంపై సంతోషం వ్యక్తంచేశారు. తమ ప్రభుత్వ పాలనలో భారత్‌లో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, విధానాల్లో పారదర్శకత వంటి పలు మార్పులు చోటుచేసుకున్నాయని అన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్.. త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని విశ్వాసం వ్యక్తంచేశారు. ఈ వృద్ధి కేవలం ఒకే రంగానికి పరిమితం కాకుండా అన్నిరంగాల్లో కనిపిస్తోందని మోదీ అన్నారు. ఆర్థిక స్వార్థం వల్ల ఎదురయ్యే సవాళ్లు ఎదుర్కొంటామని ప్రధాని మోడీ అన్నారు. జూన్ త్రైమాసికంలో భారతదేశం బలమైన ఆర్థిక పనితీరును కనబరించిందని ప్రశంసించారు. ఆర్థిక స్వార్థం ద్వారా నడిచే సవాళ్లను దేశం ఎలా ఎదుర్కొందో ఇదే చక్కని ఉదాహరణ అన్నారు. భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని.. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందన్నారు. ఇక భారతదేశంలో సెమీకండక్టర్ భవిష్యత్తును నిర్మించడానికి అంతర్జాతీయ సమాజం సిద్ధంగా ఉందనే స్పష్టమైన సందేశాన్ని సెమికాన్ ఈవెంట్ పంపిందని తెలిపారు. తాము మేడిన్ ఇండియా ఉత్పత్తులను వినియోగిస్తున్నట్లు- ప్రపంచదేశాలన్నీ చెప్పుకొనే రోజు త్వరలోనే రానుందని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలకు భారత్‌పై నమ్మకం పెరిగిందనడానికి ఇదే ఉదాహరణ అని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా పోటీ- పెరిగిన తరుణంలోనూ భారత్‌కు ఆదరణ తగ్గలేదన్నారు. భారత్‌పై అమెరికా భారీగా పన్నులు విధిస్తున్న నేపథ్యంలో మోదీ మాటలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రతి పరికరంలో ఇండియన్ మేడ్ చిప్ ఉండాలనేది తమ కల అని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. సెమీకాన్ ఇండియా 2025 సదస్సులో తొలి 'మేకిన్-ఇండియా' మైక్రో ప్రాసెసర్ చిప్‌లను ప్రధాని మోదీకి ఆయన అందించారు. భారత్ తయారుచేసిన విక్రమ్ 32-బిట్ ప్రాసెసర్‌తోపాటు- 4 -టెస్ట్ చిప్స్‌ను అందించారు. ఈ తొలి మైక్రో ప్రాసెసర్ చిప్‌ను ఇస్రో సెమీ కండక్టర్ ల్యాబ్ అభివృద్ధి చేసిందన్నారు. వాహక నౌకల్లో కఠిన వాతావరణ పరిస్థితుల్లోనూ పనిచేసేలా దీనిని రూపొందించినట్లు- తెలిపారు. సెమీ కండక్టర్ ఎకోసిస్టమ్ పెంపొందించడమే లక్ష్యంగా కేంద్రం చర్యలు తీసుకుంటుందన్నారు. కొన్నేళ్ల క్రితం ప్రధాని దూరదృష్టితో ఆలోచించి.. దీనిని ప్రారంభించినట్లు- తెలిపారు. దీంతో కేవలం 3.5 సంవత్సరాల వ్యవధిలో ప్రపంచదేశాలు భారతదేశం వైపు నమ్మకంగా చూస్తున్నాయన్నారు. ప్రస్తుతం దేశంలో ఐదు సెమీకండక్టర్ యూనిట్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని అన్నారు. ఇటీవల జపాన్ పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ భారత్-జపాన్ సంయుక్త ఆర్థిక సదస్సు లో ప్రసంగించారు. సెమీకండక్టర్ల పరిశ్రమల నుంచి స్టార్టప్‌ల వరకూ జపాన్ భారత్‌కు అత్యంత కీలక భాగస్వామిగా ఉందని ప్రధాని పేర్కొన్నారు. జపాన్ సంస్థలు భారత్‌లో 40 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టాయని గుర్తుచేశారు. జపాన్ ప్రధాని ఇషిబాతో ఏఐ, సెమీ కండక్టర్లు, బుల్లెట్ రైలు, పెట్టుబడులే అజెండాగా ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

# ఉత్తరాదిలో వర్ష బీభత్సం

**మళ్లీ పెరిగిన వరదలు**

**పలు రాష్ట్రాల్లో వరదలతో అతలాకుతలం**

**ఢిల్లీని ముంచెత్తిన యుమునా వరదలు**



న్యూఢిలీ: ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వాగులు, వంకలు, నదులు ప్రమాదకర స్థాయిలో ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. యమునా ఉధృతితో ఢిల్లీ నగరం నీట మునిగింది. ఇప్పటికే ఇళ్లలోకి నీరు చేరుతోంది. దిల్లీలోని యమునా నదిలో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. నదీ ప్రవాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచించారు. ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్‌ల్లో కొండచరియలు విరిగిపడి ఏడుగురు మృతిచెందారు. రాష్ట్రంలో పలుచోట్ల ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో సిమ్లాలోని వేర్వేరు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడి తండ్రీ, కుమార్తె సహా ఐదుగురు మరణించారు. ఉత్తరాఖండ్‌లోని సోన్‌ప్రయాగ్ గౌరీకుండ్ మధ్య ఉన్న కేదార్‌నాథ్ జాతీయ రహదారిపై కొండచరియలు విరిగిపడి ఇద్దరు మృతిచెందారు. ఆరుగురు గాయపడ్డారు. దీంతో ఈ నెల 3 వరకు కేదార్‌నాథ్ యాత్రను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. ఉత్తరకాశీ జిల్లాలోని కమ్లా నదితో పాటు, దేహ్రాదూన్‌లోని శాలినీ నది, తెహ్రీ జిల్లాలోని అగ్లర్ నది, రుదప్రయాగ్‌లోని అలకనందా, మందాకిని నదులు ప్రమాదస్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. పంజాబ్, హరియాణా, చండీగఢ్‌ల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. లూధియానాలో అత్యధికంగా 216.70 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. పఠాన్‌కోట్, గుర్‌దాస్‌పుర్, ఫాజిల్కా, కపూర్థలా, తరన్‌తరన్, ఫిరోజ్‌పుర్, హోశియార్‌పుర్, అమృత్‌సర్ జిల్లాల్లోని పలు గ్రామాలు నీట మునిగాయి. ఈ ఆరు జిల్లాల్లో మంగళవారం వరకూ భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీచేసింది. పంజాబ్‌లో వర్షాల కారణంగా పలు రైళ్లు రద్దయ్యాయి. రాష్ట్రంలోని 793 రోడ్లను మూసి వేశారు. ఈ నెల 3వరకు అన్ని విద్యాసంస్థలను మూసివేయాలని పంజాబ్ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు ఇచ్చింది. రాజస్థాన్ రాజధాని జైపుర్‌తో సహా పలు ప్రాంతాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. రాష్ట్రంలో పిడుగుపాటుకు ఇద్దరు మృతిచెందారు. ఒకరు నదీ ప్రవాహంలో కొట్టుకుపోయారు. జమ్మూ, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్‌లలో వరదల్లో చిక్కుకొన్న 5 వేల మందిని, 300 మంది పారామిలటరీ దళాల సిబ్బందిని రక్షించామని సైన్యం తెలిపింది. పంజాబ్‌లో ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆ రాష్ట్ర గవర్నర్ గులాబ్ చంద్ కటారియాతో పాటు- ముఖ్యమంత్రి భగవంత్ మాన్‌తో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఫోన్‌లో మాట్లాడారు. మరోవైపు జమ్మూకశ్మీర్‌లో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి అధికారులతో సమీక్షించారు. వరదల్లో నష్టపోయిన పంజాబ్, జమ్మూకశ్మీర్‌లను కేంద్రం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీఇచ్చారు.

# తమ్మిలేరుకు పెరిగిన వరద

**శనివారపుపేట కాజ్‌వే మూసివేత**

ఏలూరు: తమ్మిలేరులో వరద నీరు పెరుగుతూ ఉండడంతో శనివారపు పేట కాజ్‌వేను బారికేడ్లతో మూసివేశారు. శనివారం పేట నుండి వచ్చే వాహనాలు అమీనాపేట నుండి వెళ్లే వాహనాలు రాకపోకలు నిలిపివేశామని పోలీసులు తెలిపారు. వరద నీరు తగ్గుముఖం పట్టగానే రాకపోకలు పునరుద్ధరిస్తామని చెప్పారు. మంగళవారం తెల్లవారుజామున తమ్మిలేరు వరద నీటి ప్రవాహం శనివారపు పేట కాజ్వే పైకి రెండు అడుగుల ఎత్తుకు చేరుకుంది. అర్ధరాత్రి సమయంలో మూడో పట్టణ పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగానే శనివారపు పేట వైపుకు రాకపోకలు నిలిపివేశారు. ప్రస్తుతం వరద నీటి ప్రవాహం పైకి చేరుకోవడంతో కాజ్వేకి రెండు పక్కల పోలీసు బందోబస్తు ఏర్పాటు- చేశారు. తమ్మిలేరు రిజర్వాయర్ నుంచి 6000 క్యూసెక్కుల నీటిని విడుదల చేసిన సందర్భంగా ఏలూరులోని శనివారపు పేట కాజ్వే పైనుంచి వరదనీరు ప్రవహిస్తుంది. కాజ్ వే పై రాకపోకలను ఆపేశారు. ప్రవాహానికి చెత్త, గుర్రపు డెక్క వంటివి అడ్డుపడకుండా ఎప్పటికప్పుడు జెసిబి తో క్లియర్ చేస్తున్నారు. తమ్మిలేరు నుంచి భారీ వరద నీరు విడుదల కావడంతో ఏలూరు శనివారపు పేట మధ్య ఉన్న కాజ్వే ముంపుకు గురైంది. ఈ నేపథ్యంలో ఏలూరు నుండి శనివారపు పేటకు వెళ్లే రాకపోకలు బంద్ అవ్వగా తాజా పరిస్థితిని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి మంగళవారం ఉదయం పరిశీలించారు. తమ్మిలేరుకు వరద నీరు పెరగడంతో ఏలూరు నగరంలో తంగెళ్ళమూడి ప్రాంతంలో లోతట్టు- ప్రాంతాలు జలమయమయ్యాయి. ఇందులో భాగంగానే తంగెళ్ళ మూడి ఏటిగట్టు- ప్రాంతంలో వరదనీరు ఇండ్లలోకి చేరింది. ఈ ప్రాంతాన్ని ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఏలూరు ఆర్డీవో లు ఈరోజు పరిశీలించారు. తమ్మిలేరు వరద ఉధఅతి పెరుగుతున్న నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా ఏటిగట్టు- వద్ద ఇసుక బస్తాలను మున్సిపల్ సిబ్బంది చేరవేస్తున్నారు.

# షాంఘైలో అరుదైన సంఘటన
## జిన్‌పింగ్ కుడిభుజం కైక్వీతో మోడీ భేటీ

న్యూఢిల్లీ: చైనా కమ్యునిస్టు పార్టీలో కఠినమైన వ్యక్తి. పేరున్న కైక్వీ ప్రధాని మోడీతో భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రధాని మోడీ చైనా పర్యటన సందర్భంగా అధ్యక్షుడు జిన్‌పింగ్ స్వయంగా కైక్వీని రంగంలోకి దింపారు. భారత ప్రధానితో ఇరుదేశాల సంబంధాలపై చర్చించాలని సూచించారు. ప్రధాని మోడీ,కైక్వీ మధ్య దాదాపు 45 నిమిషాలపాటు సమావేశం జరగడం తింజాయన్ దౌత్యవర్గాల్లో ప్రకంపనలు సృష్టించాయి. ఈసందర్భంగా ప్రధాని తన ఆలోచనలను ఆయనతో పంచుకొన్నారు. ఎందుకంటే కైక్వీకి నవ్వడమే తెలియదట. అంటే అంత సీరియస్‌గా ఉండే వ్యక్తి మోడీ చర్చలు జరపడం నిజంగా ఓ శుభపరిణామం. అతడు అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు కుడిభుజం అని చైనా కమ్యూనిస్ట్ పార్టీ వర్గాలు చెబుతుంటాయి. పార్టీలో పలు కీలక పదవులను ఆయన నిర్వహిస్తున్నారు. బీజింగ్‌లోని విదేశీ దౌత్యవేత్తలు ఆయనతో భేటీ కావడానికి ఆసక్తి చూపినా.. చాలావరకు ఆయన వాటికి దూరంగా ఉంటారు. కానీ, ఇటీవల ఎస్‌సీవోలో పాల్గొన్న ఏ దేశ నాయకుడినీ ఆయన బహిరంగంగా కలవలేదు. కానీ, మోదీ-జిన్‌పింగ్ ద్వైపాక్షిక భేటీకి మాత్రం హాజరయ్యారు. ఇరుదేశాల సంబంధాలు వేగంగా సాధారణ స్థితికి చేరడానికి ఈ భేటీ- దోహదపడుతుందని నమ్ముతున్నారు. చైనాలోని భారత వ్యతిరేక వర్గాలకు ఈ భేటీ- బలమైన సంకేతాలు పంపినట్లు భావిస్తున్నారు. కైక్వీ ప్రస్తుతం కమ్యూనిస్టు పార్టీ సెక్రటేరియట్‌లో ఫస్ట్‌ర్యాంకింగ్ హోదా, పొలిట్‌బ్యూరో స్టాండింగ్ కమిటీలో సభ్యుడిగా ఉన్నారు. అన్నింటికీ మించి జిన్‌పింగ్‌కు అత్యంత సన్నిహితుడు. ఆయనకు చీఫ్ ఆఫ్ స్టాఫ్. మావో యుగం తర్వాత ఈ రెండు పదవులు ఏకకాలంలో చేపట్టిన వ్యక్తి ఆయనే. చైనాలోని అధికార క్రమంలో ఐదో స్థానంలో ఉన్నారు. ఫుజియాన్ ప్రావిన్స్‌కు చెందిన కై, షీ జిన్‌పింగ్ ను 1980ల్లో తొలిసారి కలిశారు. ప్రస్తుతం ర్యాంకులు ఎలాఉన్నా.. చైనా ప్రీమియర్ లి క్వియాంగ్‌తో సమానంగా ఆయన మాట చెల్లుబాటవుతుంది. పార్టీలో తెలివైన వ్యక్తిగా.. అందుబాటులో ఉండే నేతగా ఆయనకు పేరుంది. గతంలో సోషల్ మీడియాలో ఆయనకు కోటి మంది ఫాలోవర్లు ఉండేవారు. జిన్‌పింగ్ అధ్యక్ష పదవి చేపట్టాక దానిని ఆయన పక్కనపెట్టారు. దీంతోపాటు- ఆయన బయట కనిపించడం కూడా అరుదుగా మారింది. ఆ తర్వాత చాలా వేగంగా పొలిట్ బ్యూరోలోకి వెళ్లారు. జిన్‌పింగ్‌ను బహిరంగానే మావోతో పోల్చిన తొలి నాయకుడు ఆయనే. అలాంటి వ్యక్తి అనూహ్యంగా భారత ప్రధాని మోడీతో సమావేశం కావడం భవిష్యత్ బంధానికి ప్రేరణగా చెబుతున్నారు. ఇది భారత, చైనా సంబంధాలను బలోపేతం చేస్తుందని కూడా అంటున్నారు.

# మోడీ, జిన్‌పింగ్,పుతిన్‌ల భేటీ
## వీడియో షారే చేసిన కాలిఫోర్నియా గవర్నర్



శాన్‌ఫ్రాన్సిస్కో:భారీ సుంకాల విధింపు నేపథ్యంలో భారత్- అమెరికా మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ చైనాలో పర్యటించడం.. ఆ దేశాధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్‌లతో భేటీ కావడం ఆసక్తి రేకెత్తించాయి. ఈ ముగ్గురు అధినేతలు కలిసి ఉన్న వీడియోను కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్ ఎక్స్‌లో పోస్టు చేసి.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు కౌంటర్ ఇచ్చారు. ఎస్-సీవో సదస్సు నేపథ్యంలో మోదీ, జిన్‌పింగ్, పుతిన్ లు కలుసుకున్నారు. ఈక్రమంలో రష్యా అధినేత, భారత ప్రధాని చేతులు పట్టు-కొని నడుస్తూ.. జిన్‌పింగ్ వద్దకు వెళ్తున్న వీడియోను న్యూసమ్ పోస్టు చేశారు. దీనికి 'భయపడకండి.. ట్రంప్ తన గార్డ్‌లను షికాగోకు పంపుతున్నారు' అని రాసుకొచ్చారు. షికాగోలో నేరాలు, అక్రమ వలసలను అరికట్టడంలో ట్రంప్ ప్రణాళికలపై ప్రతిష్టంభన నెలకొంది. ఈక్రమంలో ట్రంప్‌ను విమర్శిస్తూ.. న్యూసమ్ ఈ పోస్టు చేసినట్లు- తెలుస్తోంది. దేశంలో శాంతిభద్రతల విషయంలో ఇటీ-వల ట్రంప్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అందులోభాగంగా షికాగో, న్యూయార్క్‌లలో నేషనల్ గార్డ్స్‌ను మోహరించే యోచనలో ఉన్నట్లు- తెలిపారు. ఆయన ప్రకటనపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. కాగా.. అక్రమ వలసదారుల ఏరివేతే లక్ష్యంగా ఇటీ-వల లాస్‌ఏంజెలెస్‌లో ఫెడరల్ అధికారులు చేపట్టిన తనిఖీలు ఉద్రిక్తతలకు దారితీసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ట్రంప్ అక్కడికి నేషనల్ గార్డు బృందాలను తరలించారు. నాడు న్యూసమ్ దీన్ని తీవ్రంగా ఖండించారు. ఇటీవల దేశ రాజధాని వాషింగ్టన్‌లో కూడా నేషనల్ గార్డ్ బలగాలను మోహరిస్తున్నట్లు- ట్రంప్ ప్రకటించారు.

# లోన్లపై కొత్త వడ్డీ రేట్లు..




ఎస్‌బీఐ కీలక ప్రకటన చేసింది. లేటెస్ట్ ఎంసీఎల్ఆర్ రేట్లు ప్రకటించింది. ఈ ఎంసీఎల్ఆర్‌ను బట్టే లోన్లపై వడ్డీ రేట్లు ఆధారపడి ఉంటాయని చెప్పొచ్చు. జనవరి 15 నుంచే ఈ కొత్త వడ్డీ రేట్లు అమల్లోకి రానున్నాయి. ఏయే ఎంసీఎల్ఆర్ ఏ లోన్లకు ముడిపడి ఉంటాయనేది చూద్దాం.

ప్రభుత్వ రంగానికి చెందిన అతిపెద్ద బ్యాంక్.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్లను సవరించింది. ఇప్పుడు జనవరి 15 నుంచి కొత్త వడ్డీ రేట్లు అమల్లోకి రానున్నట్లు వెల్లడించింది. ఇది 2025 ఫిబ్రవరి 15 వరకు కొనసాగుతాయని తాజాగా బ్యాంక్ తన అధికారిక వెబ్‌సైట్లో వెల్లడించింది. ఎంసీఎల్ఆర్ మారితే బ్యాంకులో ఇతర అన్ని రకాల లోన్లపై ప్రభావం పడుతుందని చెప్పొచ్చు. ఇందులో హోం లోన్లు, పర్సనల్ లోన్లు, కార్ లోన్లు వంటివి ఉన్నాయి. అయితే ఫైనల్ రుణ రేట్లు అనేది రుణ గ్రహీత ఆదాయం, జీతం, సిబిల్ స్కోరు ఇతర అంశాల ఆధారంగా మారుతుంటాయని చెప్పొచ్చు. ఎంసీఎల్ఆర్ అనేది బ్యాంకులు దాదాపు ప్రతి నెలా ప్రకటిస్తూనే ఉంటాయి. ఇవి పెరగొచ్చు లేదా తగ్గొచ్చు లేదా స్థిరంగా ఉండొచ్చు.

ఎంసీఎల్ఆర్ అనేది రుణ ఆధారిత వడ్డీ రేటు. బ్యాంకులు లోన్లపై వసూలు చేసే కనీస వడ్డీ రేటు అన్నమాట. దీని కంటే తక్కువ వడ్డీకి బ్యాంకులు లోన్లు ఇచ్చేందుకు వీలుండదు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేట్లను బట్టి ఇది మారుతుంటుంది. రెపో రేటు పెరిగితే బ్యాంకులు ఎంసీఎల్ఆర్ పెంచుతుంటాయి. అక్కడ తగ్గిస్తే.. ఇక్కడ కూడా ఎంసీఎల్ఆర్ తగ్గుతుందని చెప్పొచ్చు. ఇక ఎంసీఎల్ఆర్ పెరిగితే లోన్ వడ్డీ రేట్లు పెరుగుతాయి. అప్పుడు ఎక్కువ ఈఎంఐ కట్టాల్సి వస్తుంది.

2025 జనవరికి సంబంధించి ఎస్బీఐ లేటెస్ట్ ఎంసీఎల్ఆర్ రేట్ల విషయానికి వస్తే.. ఓవర్‌నైట్ ఎంసీఎల్ఆర్ 8.20 శాతం వద్ద ఉంది. 3 నెలల ఎంసీఎల్ఆర్ 8.55 శాతంగా ఉంది. 6 నెలల టెన్యూర్‌కు ఎంసీఎల్ఆర్ 8.90 శాతంగా ఉంది. ఎక్కువగా ఆటో లోన్లకు లింక్ అయి ఉండే ఏడాది టెన్యూర్ ఎంసీఎల్ఆర్ 9 శాతంగా ఉండగా.. రెండేళ్లు, మూడేళ్ల ఎంసీఎల్ఆర్ 9.05 శాతం, 9.10 శాతంగా ఉన్నాయి. పర్సనల్ లోన్లు.. రెండేళ్ల టెన్యూర్‌కు ముడిపడి ఉంటాయి. అంటే 9.05 శాతం ఎంసీఎల్ఆర్ కాగా.. దీని కంటే కాస్త ఎక్కువ శాతంతో వడ్డీ రేట్లు ప్రారంభమవుతుంటాయి. ఇక ఎస్బీఐ బేస్ రేటు 10.40 శాతంగా ఉంది. బెంచ్‌మార్క్ ప్రైమ్ లెండింగ్ రేటు వార్షిక ప్రాతిపదికన చూస్తే 15.15 శాతంగా ఉంది. ఎస్బీఐ హోం లోన్ ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లెండింగ్ రేటు 9.15 శాతంగా ఉంది. కొత్త లోన్లపై హోం లోన్ వడ్డీ రేట్లు ప్రస్తుతం 8.50 శాతంగా ఉంది. ఇతర బ్యాంకుల విషయానికి వస్తే బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా బ్యాంకు, ఐడీబీఐ బ్యాంకు ఎంసీఎల్ఆర్ రేట్లను సవరించలేదు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు మాత్రం ఎంపిక చేసిన టెన్యూర్లపై 5 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది.

# 5 ఏళ్లకే లక్షను రూ.32 లక్షలు చేసిన స్టాక్..



రియల్ ఎస్టేట్ సెక్టార్‌కి ప్రముఖ కంపెనీ ఆర్డీబీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ పవర్ లిమిటెడ్ స్టాక్ అదరగొట్టింది. గత 5 ఏళ్ల సంవత్సరాల్లో ఏకంగా 3056 శాతం లాభాన్ని అందించి మల్టీబ్యాగర్ స్టాక్ గా నిలిచింది. లక్ష రూపాయల పెట్టుబడిని దాదాపు రూ.32 లక్షలు చేసింది. ఇప్పుడు కొత్త ప్రాజెక్టు అందుకున్నట్లు ప్రకటించిన క్రమంలో ఫోకస్ లోకి వచ్చింది. మరి ఆ స్టాక్ గురించి ఇప్పుడే తెలుసుకుందాం.

స్మాల్ క్యాప్ కేటగిరి రియల్ ఎస్టేట్ సెక్టార్ కంపెనీ ఆర్డీబీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ పవర్ లిమిటెడ్ స్టాక్ అదరగొట్టింది. తమ ఇన్వెస్టర్లను దీర్ఘకాలంలో మిలియనీర్లను చేసింది. ఈ కంపెనీ షేరు గత ఐదేళ్లలో కళ్లు చెదిరే లాభాలు అందించింది. గత 5 ఏళ్లలో 3056 శాతం లాభాన్ని అందించి మల్టీబ్యాగర్ షేర్లలో ఒకటిగా నిలిచింది. ఒకవేళ 5 ఏళ్ల క్రితం రూ. 1,00,000 పెట్టుబడి పెట్టి షేర్లు కొన్నట్లయితే ఇప్పుడు మీ షేర్ల విలువ దాదాపు రూ. 32 లక్షలు అవుతుంది. ఐదేళ్ల క్రితం రూ. 15.68 వద్ద ఉన్న కంపెనీ షేరు.. ఇప్పుడు రూ. 495 వద్దకు చేరింది.

జనవరి 10, 2025 నాటి దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ టెండర్లలో పాల్గొని రెండు లెటర్ ఆఫ్ అవార్డ్స్ పొందినట్లు కంపెనీ తెలిపింది. మొదటి ప్రాజెక్టులో భాగంగా జార?ండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లోని డీవీసీ కమాండ్ ప్రాంతంలో వివిధ రకాల బిల్డింగులపై 10 సామర్థ్యం గల గ్రిడ్ కనెక్టెడ్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఇందు కోసం కావాల్సిన ఎక్విప్మెంట్స్, స్పేర్ పార్ట్స్ సరఫరా చేయనున్నట్లు కంపెనీ తెలిపింది. రెండో ఒప్పందం (ప్రాజెక్టు)లో భాగంగా ఐదేళ్ల పాటు సోలార్ పీవీ ప్లాంట్ పూర్తి నిర్వహణ, ఆపరేషన్, మెయింటనెన్స్ చేయాలని తెలిపింది. ఈ ప్రకటన చేసిన క్రమంలో స్టాక్ ఫోకస్‌లోకి వచ్చింది. ఇన్వెస్టర్లు కొనుగోలు చేసేందుకు మొగ్గు చూపుతున్నారు.

కంపెనీ స్టాక్ అవుట్ లుక్ పరిశీలిస్తే ఇవాళ్టి స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో ఆర్డీబీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ పవర్ షేరు 2.04 శాతం లాభపడి రూ. 494.85 వద్ద ట్రేడవుతోంది. ఈ షేరు 52 వారాల గరిష్ఠ ధర రూ. 612.65, కనిష్ఠ ధర రూ. 78.30గా ఉంది. గత వారం రోజుల్లో ఈ షేరు 1 శాతం, గత నెల రోజుల్లో 8 శాతం నష్టపోయింది. అయితే గత ఆరు నెలల్లో ఈ షేరు 240 శాతం మేర లాభాలు ఇచ్చింది. గత ఏడాదిలోనే ఈ షేరు 468 శాతం మేర పెరిగింది. గత ఐదేళ్లలో 3056 శాతం లాభాన్ని అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 855.27 కోట్లుగా ఉంది. ఈ స్టోరీ కేవలం సమాచారం కోసమే. స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు రిస్క్‌తో ఉంటాయి. నష్టభయం ఎక్కువ. పూర్తి వివరాలు తెలుసుకుని, నిపుణుల సలహా మేరకే పెట్టుబడి పెట్టాలి. లేదంటే నష్టపోవచ్చు.

# పాత పన్ను విధానం రద్దు?



కేంద్ర ప్రభుత్వం కొంత కాలంగా కొత్త పన్ను విధానంలోనే ఎక్కువగా మార్పులు చేస్తూ.. ట్యాక్స్‌పేయర్లకు దీనిని ఆకర్షణీయంగా మారుస్తున్న సంగతి తెలిసిందే. దీంట్లోనే పన్ను రేట్లను సరళీకరిస్తూ వచ్చింది. పన్ను రేట్లు ఇక్కడే కాస్త తక్కువగా ఉన్నాయి. ఈ క్రమంలోనే కొన్నాళ్లుగా మార్పులు చేయని పాత పన్ను విధానాన్ని కేంద్రం రద్దు చేస్తుందన్న అనుమానాలు పెరిగిపోతున్నాయి. నిపుణులు ఏమంటున్నారో చూద్దాం.

భారత్‌లో నిర్దిష్ట ఆదాయ పరిమితి దాటితే పన్ను చట్టంలోని పన్ను శ్లాబులకు అనుగుణంగా ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుందన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం పాత, కొత్త అని రెండు పన్ను విధానాలు ఉన్న సంగతి తెలిసిందే. డీఫాల్ట్‌గా మాత్రం కొత్త పన్ను విధానాన్నే ఉంచగా.. అవసరమైతే పాత పన్ను విధానంలోకి మారొచ్చు. అయితే ఈ క్రమంలోనే ఇప్పుడు 2025, ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్‌కు ముందు ఈ పన్ను విధానంపై తెగ చర్చ నడుస్తోంది. పాత పన్ను విధానాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయొచ్చన్న అనుమానం పెరుగుతోంది. ప్రస్తుతానికి కేంద్ర ప్రభుత్వ వర్గాల నుంచి దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన రానప్పటికీ.. సంకేతాలు అలానే ఉన్నాయని చెబుతున్నారు నిపుణులు. ఎప్పుడైనా దీనిపై ప్రకటన రావొచ్చన్న చర్చ నడుస్తోంది. 2020 బడ్జెట్ సమయంలోనే కేంద్ర ప్రభుత్వం.. కొత్త పన్ను విధానం లాంఛ్ చేసింది. అయితే పాత పన్ను విధానంలో పన్ను మినహాయింపులు, తగ్గింపులు ఉన్నట్లుగా కొత్త పన్ను విధానంలో లేకపోయినా ట్యాక్స్ రేట్లు మాత్రం దానితో పోలిస్తే కాస్త తక్కువే ఉన్నాయని చెప్పొచ్చు.

అయితే పాత పన్ను విధానంలో పలు పథకాల్లో పెట్టుబడులపై, హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై, హోం లోన్ అసలుపై ఇలా వేర్వేరు పెట్టుబడులపై ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 80 సహా ఇతర సెక్షన్ల కింద పన్ను తగ్గించుకునేందుకు చాలానే ఆప్షన్లు ఉన్నాయి. అందుకే ఇలాంటి బెనిఫిట్స్ కోరుకునేవారు.. పాత పన్ను విధానంలో కొనసాగుతున్నారు. అయితే ఆకర్షణీయ స్థాయిలో వడ్డీ రేట్లు తక్కువగా ఉన్న క్రమంలో.. ఎక్కువగా కొత్త పన్ను విధానాన్నే ఎంచుకుంటున్నారు. సెక్షన్ 80 కింద గరిష్ఠంగా ఒక ఆర్థిక సంవత్సరంలో రూ. 1.50 లక్షల వరకు ట్యాక్స్ తగ్గించుకోవచ్చు. నిపుణులు మాత్రం ఇప్పుడు పాత పన్ను విధానం రద్దు ఉంటుందన్న వాదనలతో ఎక్కువగా ఏకీభవిస్తున్నారు.

'కొత్త పన్ను విధానానికి కేంద్ర ప్రభుత్వం పక్షపాతంగా వ్యవహరిస్తోంది. కొత్త పన్ను విధానం ప్రకటించిన తర్వాతి నుంచి చూస్తే.. పాత పన్ను విధానంలో ఎలాంటి మార్పులు చేయట్లేదు. ఇక్కడ మినహాయింపుల్ని పెంచట్లేదు. ఆర్థిక మంత్రి ఒక్కసారిగా పాత పన్ను విధానాన్ని పూర్తిగా రద్దు చేసినా ఆశ్చర్యపోనక్కర్లేదు' అని ముంబై బేస్డ్ ట్యాక్స్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ ఎక్స్‌పర్ట్ బల్వంత్ జైన్ అన్నారు.

పాత పన్ను విధానాన్ని రద్దు చేయాలన్న ఆలోచన ఏదైనా కేంద్రానికి ఉంటే.. ముందుగానే దీని గురించి ప్రకటన చేస్తే.. దానికి తగ్గట్లుగా ఎక్కువగా పెట్టుబడులు పెట్టే మధ్యతరగతి వారు ఏర్పాట్లు చేసుకుంటారని చెబుతున్నారు విభవంగల్ అనుకులకర ప్రైవేట్ లిమిటెడ్ ఫౌండర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సిద్ధార్థ్ మౌర్య. ఇంకా..

ఒకవేళ కేంద్రం దశలవారీగా పాత పన్ను విధానం రద్దు చేయాలని చూస్తే.. అప్పుడు కొత్త పన్ను విధానంలోనూ ఏమైనా మినహాయింపులు కల్పించి మధ్యతరగతికి ప్రోత్సాహం కల్పించాలని కోరుతున్నారు ఫిన్‌కార్పిట్ కన్సల్టింగ్ అసోసియేట్ డైరెక్టర్ గౌరవ్ సింగ్ పార్మర్. మరి బడ్జెట్‌లో దీనిపై నిర్మలమ్మ ఏమైనా ప్రకటన చేస్తారో చూడాలి.

# కార్చిచ్చుకు కారణమేంటి..



అమెరికా చరిత్రలో అత్యంత ఘోర విపత్తుగా భావిస్తున్న లాస్ ఏంజెల్స్ కార్చిచ్చు ఇంకా కొనసాగుతూనే ఉన్నది. జనవరి 7న మొదలైన ఈ వైల్డ్ ఫైర్ వారం రోజులు గడుస్తున్నప్పటికీ పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. అగ్నిమాపక సిబ్బంది చిన్నచిన్న మంటలను అదుపులోకి తెస్తున్నా.. పెద్ద అగ్ని కీలలు అదుపులోకి రావడం లేదు.

లాస్ ఏంజెల్స్: అమెరికా చరిత్రలో అత్యంత ఘోర విపత్తుగా భావిస్తున్న లాస్ ఏంజెల్స్ కార్చిచ్చు ఇంకా కొనసాగుతూనే ఉన్నది. జనవరి 7న మొదలైన ఈ వైల్డ్ ఫైర్ వారం రోజులు గడుస్తున్నప్పటికీ పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. అగ్నిమాపక సిబ్బంది చిన్నచిన్న మంటలను అదుపులోకి తెస్తున్నా.. పెద్ద అగ్ని కీలలు అదుపులోకి రావడం లేదు. బలమైన గాలుల కారణంగా మంటలు మరింత తీవ్రతరం అవుతాయని అంచనావేస్తున్నారు.కాగా, కార్చిచ్చు కారణంగా ఇప్పటివరకు వేలాది ఇండ్లను ధ్వంసమవగా, 25 మంది మృతిచెందారు. దాదాపు 30 మంది తప్పిపోగా వేలాదిమంది నిరాశ్రయులయ్యారు. సుమారు 30 వేల ఎకరాలకుపైగా ఈ మంటలు వ్యాపించినట్లు తెలుస్తున్నారు. అసలు ఈ కార్చిచ్చుకు కారణం ఏంటి? మంటలు ఎలా అంటుకున్నాయి? దీనివెనుక ఏదైనా కుట్ర దాగి ఉన్నదా? అనే సందేహాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రాణాలను హరిస్తున్న దావాగ్నిపై ఫెడరల్ విచారణ ప్రారంభమైంది. జోస్ మెడినా ఆధ్వర్యంలో 75 మందితో కూడిన ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఆల్కహాల్ టొబాకో అండ్ ఫైర్‌ఆర్మ్స్ బృందం దర్యాప్తు చేపట్టింది. మంటలు ఎలా అంటుకున్నాయనే ప్రశ్నకు సమాధానం కోసం అంతా ఎదురుచూస్తున్నారు. ప్రతిఒక్కరికి సందేహాన్ని తాము తీర్చుతాం. కానీ లోతుగా విచారించిన తర్వాతే జవాబు లభించే అవకాశం ఉంటుందని విచారణ బృందానికి నేతృత్వం వహిస్తున్న జోస్ అన్నారు. ఈనెల 7న లాస్ ఏంజెల్స్‌కు పశ్చిమాన 32 కిలోమీటర్ల దూరంలోని పాలిసేస్‌లో మంటలు అంటుకున్నాయి. లాస్ ఏంజెల్స్ మాత్రమే కాదు, కాలిఫోర్నియాలోని చుట్టుపక్కల నగరాల నుంచి తెప్పించిన ఫైర్ ఇంజిన్లు, హెలికాప్టర్లతో నీటిని గుమ్మరిస్తున్నా మంటలు అదుపులోకి రావడం లేదు. ఇక్కడ 23 వేలకుపైగా ఎకరాల్లో మంటలు అంటుకున్నాయి.బలమైన గాలులు వీస్తుండటంతో లాస్ ఏంజెల్స్‌కు ఉత్తరం వైపున ఈటన్ ప్రాంతానికి మంటలు వ్యాపించాయి. ఇక్కడ కూడా 14 వేల ఎకరాలకు మంటలు అంటుకున్నాయి. శాన్ ఫెర్నాండోకు ఉత్తరాన హస్ట్ అనే చోట కూడా కార్చిచ్చు అంటుకున్నది. ఇక్కడ 800 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఆస్తులు కాలిబూడిదయ్యాయి.

న్యూ ఇయర్ వేడుకల ప్రభావమేనా?

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కాల్చిన బాణసంచా వల్ల కార్చిచ్చు సంభవించినట్లు అనుమానిస్తున్నారు. ఉపగ్రహ ఛాయా చిత్రాలు, రేడియో కమ్యూనికేషన్లు, స్థానికుల కథనాలు ఈ అనుమానాలకు ఊతమిస్తున్నాయి. దీనిపై వాషింగ్టన్ పోస్ట్ ఓ వార్త కథనాన్ని ప్రచురించింది.

దొంగల చేతివాటం... పాలిసేడ్స్‌లో సంపన్నులు నివసిస్తుంటారు. కార్చిచ్చు వల్ల వారు ఇండ్లను వదిలి వెళ్లిపోయారు. దీంతో దొంగలు ఆ ఇండ్లను దోచుకుంటున్నారు. ఓ దొంగ ఏకంగా అగ్నిమాపక సిబ్బంది ధరించే యూనిఫాంతో సంచరించడాన్ని అధికారులు గుర్తించారు.

# క్యాన్సర్ నుంచి బయటపడ్డాను..



బ్రిటన్ యువరాజు విలియం సతీమణి, ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కేట్ మిడిల్టన్ కీలక ప్రకటన చేశారు. తాను క్యాన్సర్ నుంచి బయటపడ్డట్లు వెల్లడించారు.

బ్రిటన్ యువరాజు విలియం సతీమణి, ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కేట్ మిడిల్టన్ కీలక ప్రకటన చేశారు. తాను క్యాన్సర్ నుంచి బయటపడ్డట్లు వెల్లడించారు. ఈ మేరకు ఇన్ స్టా వేదికగా పోస్టు పెట్టారు. ఇప్పుడు చాలా ఉపశమనంగా ఉందని, ఇక నుంచి పూర్తిగా కోలుకోవడం పైనే దృష్టిసారించినట్లు తెలిపారు. అయితే సాధారణ స్థితికి రావడానికి ఇంకాస్త సమయం పడుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు విలియమ్‌తో కలిసి ఆసుపత్రిని సందర్శించారు. అక్కడ చికిత్స పొందుతున్న క్యాన్సర్ రోగులను పరామర్శించారు. గతేడాది చికిత్స సమయంలో ఆసుపత్రి సిబ్బంది తనను చాలా బాగా చూసుకున్నట్లు కేట్ మిడిల్టన్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ మేరకు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. తాను క్యాన్సర్‌తో బాధపడుతున్నట్లు ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కట్ మిడిల్టన్ గతేడాది మార్చిలో ప్రకటించిన విషయం తెలిసిందే. అనారోగ్యం వల్ల జనవరిలో పొత్తికడుపు శస్త్రచికిత్స చేయించుకున్నట్లు తెలిపారు. శస్త్రచికిత్స విజయవంతం అయినప్పటికీ ఆ తర్వాత నిర్వహించిన వైద్య పరీక్షల్లో తనకు క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయ్యిందని పేర్కొన్నారు. ఇక అప్పటి నుంచి ఆమె బయటి ప్రపంచానికి కనిపించలేదు. పలు దశల వారీగా కీమోథెరపీ చేయించుకున్నారు.

# ఎట్టకేలకు.. యూన్ సుక్ యేల్ అరెస్ట్



అభిశంసనకు గురైన దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌ను పోలీసులు ఎట్టకేలకు అరెస్టు చేశారు. తీవ్ర ప్రతిఘటనల అనంతరం యోల్‌ను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు ప్రకటించారు. దీంతో దక్షిణ కొరియా చరిత్రలో అరెస్టయిన తొలి అధ్యక్షుడిగా యోల్ నిలిచారు.

సియోల్: అభిశంసనకు గురైన దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌ను పోలీసులు ఎట్టకేలకు అరెస్టు చేశారు. తీవ్ర ప్రతిఘటనల అనంతరం యోల్‌ను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు ప్రకటించారు. దీంతో దక్షిణ కొరియా చరిత్రలో అరెస్టయిన తొలి అధ్యక్షుడిగా యోల్ నిలిచారు. అంతకుముందు బుధవారం తెల్లవారుజామున సియోల్‌లోని అధ్యక్ష భవనం వద్ద నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. యోల్‌ను అరెస్టు చేసేందుకు 3 వేల మందికిపైగా పోలీసులతో యాంటీ కరెప్షన్ ఇన్వెస్టిగేటర్లు ఆయన అధికార నివాసానికి చేరుకున్నారు. అయితే వారిని అధికార పార్టీకి చెందిన నాయకులు, యోల్ మద్దతుదారులు, వ్యక్తిగత సిబ్బంది, సైన్యం పోలీసులతోపాటు విచారణ అధికారులను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. అయితే తీవ్ర ప్రతిఘటనల నడుమ అధ్యక్ష భవనంలోకి ప్రవేశించిన అధికారులు యోల్‌ను అరెస్టు చేశారు. ఓ ఎరుపు రంగు బస్సులో ఆయనను అక్కడి నుంచి తరలించారు. ఆయన్ని ఎక్కడి తీసుకెళ్లారనే విషయాన్ని అధికారులు వెల్లడించలేదు. అయితే యోల్‌ను గవాచియాన్‌లోని కరప్షన్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ కార్యాలయానికి తరలించే అవకాశం ఉన్నది. అక్కడ మార్షల్ లా విధింపు కేసులో విచారణ జరుపనున్నారు. అరెస్టు వారెంట్ నేపథ్యంలో 48 గంటలపాటు ఆయన్ని అదుపులో ఉంచుకునే అధికారం సీఐవోకు ఉంటుంది.

డిసెంబర్ 3న దేశంలో ఎమర్జెన్సీ మార్షల్ లా విధించిన విషయం తెలిసిందే. దీంతో ఆయనపై నేషనల్ అసెంబ్లీ 204-85 ఓట్లతో అభిశంసన తీర్మానాన్ని ఆమోదించింది. మార్షల్ లాను ప్రకటించిన కేసులో విచారణకు సహకరించకపోవడంతో ఆయనపై అరెస్టు వారెంటు జారీ అయింది. ఈ నేపథ్యంలో ఆయనను అరెస్టు చేసేందుకు అధికారులు ఈ నెల 3 విఫల యత్నం చేశారు. తెల్లవారు జామునే అధ్యక్ష భవనానికి చేరుకున్న అధికారులను సైన్యంతోపాటు ఆయన వ్యక్తిగత సిబ్బంది అడ్డుకున్నారు. ఆరు గంటల పాటు.. అధ్యక్షుడి భద్రతా సిబ్బందితో పోలీసులు వాగ్వాదానికి దిగారు. చివరకు అరెస్టును వాయిదా వేసుకున్న పోలీసులు వెనక్కి మళ్లారు.

# మెటాలో భారీగా ఉద్యోగాల కోత..



ప్రముఖ టెక్ దిగ్గజం మెటాలో భారీగా ఉద్యోగాలకు కోతలు పడనున్నాయి. పనితీరు ఆధారంగా ఉద్యోగులను తొలగించేందుకు రంగం సిద్ధమైంది. తక్కువ పనితీరు కనబరుస్తున్న వారిని గుర్తించారని, వారి స్థానాలను కొత్త వారితో భర్తీ చేయనున్నట్లు బ్లూమ్‌బర్గ్ వెల్లడించింది.

శాన్‌ఫ్రాన్సిస్కో: ప్రముఖ టెక్ దిగ్గజం మెటాలో భారీగా ఉద్యోగాలకు కోతలు పడనున్నాయి. పనితీరు ఆధారంగా ఉద్యోగులను తొలగించేందుకు రంగం సిద్ధమైంది. తక్కువ పనితీరు కనబరుస్తున్న వారిని గుర్తించారని, వారి స్థానాలను కొత్త వారితో భర్తీ చేయనున్నట్లు బ్లూమ్‌బర్గ్ వెల్లడించింది. మొత్తం 3600 మందిని తొలగించనున్నట్లు తెలుస్తున్నది. మెటా నేతృత్వంలో ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు ఉన్న సంగతి తెలిసిందే. ఆయా సంస్థల్లో గతేడాది సెప్టెంబర్ నాటికి 72,400 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు.

ఉద్యోగాల కోతలపై మెటా చీఫ్ మార్క్ జుకర్‌బర్గ్ స్పందించారు. పనితీరు సామర్థ్యాన్ని పెంచే క్రమంలో తక్కువ పనితీరును కనబరుస్తున్నవారిని తొలగించాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. కంపెనీని బలోపేతం చేసేందుకు పని ఆధారంగా కోతలు విధిస్తున్నామని, వారి స్థానంలో కొత్తవారిని తీసుకుంటామని స్పష్టం చేశారు. దీంతో మొత్తం ఉద్యోగుల్లో 5 శాతం మందిపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు.

కాగా, అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఈ నెల 20న ప్రమాణస్వీకారం చేయనున్నారు. అంతకుముందే మెటాలో ఉద్యోగుల మార్పులు చేర్పులు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ట్రంప్, జుకర్‌బర్గ్ మధ్య విభేదాలు ఉండేవి. 2021లో అమెరికా పార్లమెంటు భవనంపై ట్రంప్ అనుచరులు దాడి చేయడంతో ఆయనను ఫేస్‌బుక్ నుంచి బహిష్కరించిన విషయం తెలిసిందే. 2023లో మళ్లీ ఆయన అకౌంట్‌ను పునరుద్ధరించారు. అయినప్పటికీ మెటా చీఫ్‌పై ట్రంప్ విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. అయితే అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపొందడంతో.. ఆయన యంత్రానికి అనుకూలంగా జుకర్ బర్గ్ నిర్ణయాలు తీసుకుంటున్నారు. గతవారం తన సోషల్ మీడియా వేదికల్లో ఫ్యాక్ట్ చెకింగ్ ఫీచర్‌ను తొలగించారు.

ఉత్తేజిత దినపత్రిక





# రక్తంలో కొలెస్ట్రాల్ తగ్గాలంటే...

రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగితే స్ట్రోక్స్, గుండెపోటు వంటి సమస్యలు వస్తాయి. శరీరానికి ఆరోగ్యకరమైన కొవ్వు అవసరం. కానీ, ఆ కొవ్వుని సరైన స్థాయిలో ఉంచుకోవాలి. శరీరంలోని కొవ్వుని కరిగించడంలో వాము హెల్ప్ చేస్తుంది. దానిని ఎలా తీసుకోవాలో తెలుసుకోండి. రక్తంలో కొవ్వు.. కొవ్వు అనేది రక్తం, కణాల్లో కనిపించే మైనపు పదార్థం. శరీరంలోని కొవ్వుని కాలేయం ఎక్కువగా వాడుతుంది. మిగిలినది మనం తినే ఆహారం నుండి వస్తుంది. శరీరానికి కొవ్వు అవసరం. ఇది శరీరంలో విటమిన్ డి, హార్మోన్లు, ద్రవాలను తయారుచేస్తాయి. శరీర అవయవాల పనితీరుకు హెల్ప్ చేస్తుంది. కానీ, ఎక్కువ అయితే మంచిది కాదు. శరీరంలో ఇది చాలా ఎక్కువగా ఉంటే ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్ పెరుగుతుంది.



ఇది ఎక్కువ రోజులు కొనసాగితే గుండెలోని ధమనులకి మంచిది కాదు. దీని వల్ల గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుంది. అందుకే కొవ్వు స్థాయిని అదుపు చేయాలి. సహజంగా కొవ్వుని కంట్రోల్ చేసేందుకు వాము హెల్ప్ చేస్తుంది. వాములో పోషకాలు.. వాములో నియాసిన్, థయామిన్, సోడియం, ఫాస్పరస్, పొటాషియం, ప్రోటీన్, జింక్, ఐరన్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, సోడియం, ఫొలేట్, విటమిన్ ఎ, మెగ్నీషియం, కాల్షియం వంటి విటమిన్స్, మినరల్స్ ఉన్నాయి. ఇందులో కొవ్వు ఆమ్లాలు, ఫైబర్, ప్రోటీన్స్, కార్బోహైడ్రేట్స్, యాంటీ ఆక్సిడెంట్స్ కూడా ఉన్నాయి. ఇందులో ముఖ్యమైన నూనె ఉంటుంది. కొవ్వుని ఎలా తగ్గిస్తుంది.. వాములోని ఫైబర్, ఫ్యాటీ యాసిడ్స్ ఆరోగ్యకరమైన కొలెస్ట్రాల్‌కి హెల్ప్ చేస్తాయి. ఇది ఆహారానికి రుచిని ఇస్తుంది. ముఖ్య పోషకాల స్టోర్ హౌస్. ఆయుర్వేదం వాముని ఎక్కువగా సిఫార్సు చేస్తుంది. వాములో యాంటీ హైపర్లిపిడెమిక్ లక్షణాలు ఉన్నాయి. ఇవి కొలెస్ట్రాల్‌ని కంట్రోల్ చేస్తాయి. ఎలా తీసుకోవాలి.. వాము మంచిదే అయినప్పటికీ, ఎక్కువగా తీసుకోకూడదు. వాముని వంటలో వాడుతుంది. ఓ గ్లాస్ నీటిలో ఓ టీ స్పూన్ లేదా ఐదు గ్రాముల వాము వేసి స్టౌ ఆఫ్ చేయండి. కొన్ని నిమిషాలు అలానే మరిగించాలి. ఆ తర్వాత గోరువెచ్చగా ఉన్నప్పుడే తాగాలి. దీనిని నానబెట్టి తాగితే శరీరంలో థైమోల్ శోషణ వేగవంతం అవుతుంది. బెస్ట్ రిజల్ట్స్ కోసం ఉదయాన్నే తాగాలి. ఇది గుర్తుంచుకోండి.. వాముని ఎక్కువగా తీసుకుంటే కళ్ళు తిరిగి, వికారం, వాంతులు అవుతాయి. దీని వల్ల అలర్జీ వచ్చే అవకాశం ఉంది. వాముని శారీరక స్థితిని బట్టి వైద్యుల సలహా మేరకు తీసుకోవాలి. వాము ప్రయోజనా లు పొందడానికి దీనిని ఆహారంలో తీసుకోవాలి. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం.

# పెద్దవారికి థైరాయిడ్ ఉంటే..



ఈ రోజుల్లో థైరాయిడ్ సమస్యతో బాధపడేవారి సంఖ్య ఎక్కువవుతోంది. వృద్ధుల్లోనూ థైరాయిడ్ సమస్య ఎదురవుతో ంది. వయస్సు మీద పడినవారిలో ఎక్కువగా హైపోథైరాయిడి జం వచ్చే అవకాశం ఉంది. వృద్ధుల్లో థైరాయిడ్ హార్మోన్ మోతాదులు తగ్గుతుంది, ఇది వయసుతో పాటు నెమ్మదిగా ఎక్కువవుతుంది కూడా. అయితే, చాలా మందికి హైపోథైరా యిడిజం ఉన్నట్లు తెలియదు. లక్షణాలు సరిగ్గా కనిపించకపోవ డం, వేరే అనారోగ్యాల కారణంగా.. హైపోథైరాయిడిజం ఉందని తెలుసుకోలేరు. థైరాయిడ్ హార్మోన్ మోతాదులు తగ్గితే.. శరీరంలో అవయవాల పనితీరు నెమ్మదిస్తుంది. థైరా యిడ్ హార్మోన్ విడుదల తక్కువైతే.. జ్ఞాపకశక్తి తగ్గిపోవచ్చు, చర్మం పొడిబారటం, మలబద్ధకం, బరువు పెరగడం వంటి సమస్యలు ఎదురవుతాయి. వృద్ధుల్లో హైపోథైరాయిడిజమ్ లక్షణాలు ఎలా ఉంటాయో ఈ స్టోరీలో చూద్దాం. కీళ్లు, కండరాలు నొప్పులు.. వయస్సు మీద పడేకొద్దీ.. కీళ్లు, కండరాల నొప్పులు రావడం సహజం అయితే, శరీరంలో థైరాయిడ్ స్థాయిలు తగ్గినా.. కీళ్లు, కండరాల నొప్పులు వచ్చే అవకాశం ఉంది. . హైపోథైరాయిడిజమ్‌లో జీవక్రియ నెమ్మదిస్తుంది, దీంతో ఒంట్లో నీరు ఎక్కువవుతుంది. ఇది కీళ్లు, కండరాల నొప్పులకు దారితీస్తుంది. ముఖ్యంగా కాళ్లలో ని పెద్ద కండరాల నొప్పులు వచ్చే ప్రమాదం ఉంది. కొలెస్ట్రాల్ పెరుగుతుంది.. థైరాయిడ్ హార్మోన్లు మోతాదు తక్కువైతే.. శరీరం కొలెస్ట్రాల్‌ను విడగొట్టలేదు. చెడ్డ కొలెస్ట్రాల్‌ను తొలగించలేదు. దీంతో రక్తంలో కొలెస్ట్రాల్ మోతాదులు పెరిగిపోతాయి. మలబద్ధకం.. శరీరంలో థైరాయిడ్ హార్మోన్ హార్మోన్లు పడిపోతే.. మలబద్ధకం సమస్య ఎదురయ్యే అవకాశం ఉంది. థైరాయిడ్ హార్మోన్ తక్కువైతే.. శరీరంలో పేగు కదలకలు మందగిస్తాయి. దీని కారణంగా స్టీల్ మూవ్‌మెంట్ తక్కువగా ఉంటుంది.గుండె సమస్యలు.. హైపోథైరాయిడిజమ్ వల్ల రక్తం పరిమాణం తగ్గుతుంది. గుండె కండర సంకోచాలు బలహీనమవుతాయి. గుండె వేగం నెమ్మదిస్తుంది. ఇవన్నీ గుండె సమస్యలకు దారితీస్తాయి. గుండె పంపింగ్ సామర్థ్యం తగ్గితే నీరసం ఆవహిస్తుం టుంది. నెమ్మదిగా నడుస్తుంటారు. సమస్య మరింత తీవ్రమైతే ఊపిరితిత్తుల్లో, కాళ్లలో నీరు చేరుతుం ది. ఇది ఆయాసం, కాళ్ల వాపులకు దారితీ స్తుంది. మానసిక సమస్యలు.. థైరాయిడ్ పనితీరు తగ్గితే.. కుంగుబాటు (డిప్రెషన్)కు దారితీస్తుంది. కొందరు భ్రాంతులకూ లోనవుతుంటారు. మతిమరుపు.. జ్ఞాపకశక్తి తగ్గటం, ఏకాగ్రత కుదరకపోవటం, నిర్ణయాలు సరిగా తీసుకోలేకపో వటమూ హైపోథైరాయిడిజమ్ లక్షణాలు కావొచ్చు. ఎందుకంటే మెదడు పనితీరు, విషయగ్రహణ, మానసిక స్థితి తీరుతెన్నుల్లో థైరాయిడ్ హార్మోన్లు కీలక పాత్ర పోషిస్తాయి. ఇవి తగ్గిపోతే వీటి పనితీరూ మారిపోతుంది.

# పెదాలు నల్లగా మారి పగులుతున్నాయా..





చలికాలం వచ్చిదంటే చాలు.. చాలా మందికి పెదవులు పగిలిపోతాయి. ఈ సమస్యని దూరం చేయాంటే ఏం చేయాలో చూద్దాం. చలికాలం వచ్చిదంటే చాలు. చర్మ సమస్యలు వస్తాయి. అందులో ముఖ్యంగా పెదాలు కూడా పగులుతుంటాయి. దీంతో చాలా ఇబ్బందిగా ఉంటుంది. ఇలాంటి సమస్యల్ని దూరం చేయాలంటే కొన్ని టిప్స్ పాటించాలి. అవేంటో తెలుసుకోండి. గ్రీన్ టీ వాడిన బ్యాగ్స్‌ని వేడినీటిలో నానబెట్టి తర్వాత పెదాలపై అప్లై చేసి మసాజ్ చేయడం వల్ల పెదాలపై నలుపుని తగ్గిస్తాయి. రెగ్యులర్‌గా ఇలా చేస్తే పెదాలపై నలుపు తగ్గుతుంది. ఈ టిప్ వారానికి రెండు సార్లు ఫాలో అవ్వొచ్చు. కొబ్బరి నూనె.. కొబ్బరి నూనెలో మాయిశ్చరైజర్ గుణాలు ఉన్నాయి. ఇవి పెదవుల అందాన్ని, మృదుత్వాన్ని పెంచడానికి హెల్ప్ చేస్తాయి. కాబట్టి రోజూ రాత్రి పడుకునే ముందు కొబ్బరినూనె అప్లై చేయడం మంచిది. పసుపు.. కొందరి పెదాలు నల్లగా మారుతుంటాయి. అలాంటి సమస్యని దూరం చేయాలంటే పాలలో పసుపుని బాగా కలిపి పెదాలపై అప్లై చేయాలి. కాసేపటి తర్వాత మెల్లిగా మసాజ్ చేస్తూ పెదాలను క్లీన్ చేయాలి. బాదం ఆయిల్.. బాదం ఆయిల్‌లో మాయిశ్చరైజింగ్ గుణాలు కూడా ఉన్నాయి. ఇది పెదాలను హైడ్రేట్‌గా ఉంచడంలో సాయపడతాయి. దీనివల్ల పెదాల అందాన్ని పెంచుతాయి. దోసకాయ.. దోసకాయ తురుము కూడా పెదాలని అందంగా చేస్తుంది. అందుకోసం ముందుగా దోసకాయని తురుములా చేయాలి. అందులో నుంచి రసాన్ని పిండాలి. పెదవులపై ఈ రసాన్ని రాయండి. దీని వల్ల పెదాలపై నలుపు తగ్గుతుంది. పెదాలు పగలకుండా ఉంటాయి. రోజ్ వాటర్.. రోజ్ వాటర్ ఓ ఆస్ట్రింజెంట్. దీన్ని అప్లై చేస్తే పెదాల నుండి టాక్సిన్స్ తగ్గి పెదాలు అందంగా మారతాయి. కాబట్టి, రెగ్యులర్‌గా ఈ రోజ్ వాటర్ అప్లై చేస్తే పెదాలు మాయిశ్చర్ అవుతాయి. పెదాలపై తేమ పెరుగుతుంది. తేనె.. తేనె కూడా నేచురల్ మాయిశ్చరైజర్. దీన్ని పెదాలపై అప్లై చేస్తే పెదాలు హైడ్రేట్ అవుతాయి. దీంతో పొడిబారడం సమస్య తగ్గి పెదాలు పగిలిపోవడం వంటి సమస్యలు తగ్గుతాయి. ఇలాంటి సహజ పదార్థాలు వాడడం వల్ల ఎలాంటి సమస్యలు ఉండవు. నిమ్మరసం.. నిమ్మరసం అనేది ఓ సహజ బ్లీచింగ్ ఏజెంట్. నిమ్మరసాన్ని పెదాలపై రాయాలి. 10 నిమిషాల తర్వాత కడిగితే పొడిబారడం తగ్గుతుంది. దీని వల్ల పెదాలపై చర్మాన్ని సున్నితంగా మారుస్తుంది. పెదాలు పగలవు. కలబందలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, మాయిశ్చరైజింగ్ గుణాలు ఉన్నాయి. దీనిని పెదాలపై అప్లై చేస్తే పొడి పెదాలు, ఇతర సమస్యలు దూరవుతాయి. అందుకే రెగ్యులర్‌గా ఈ టిప్ ఫాలో అయితే పెదాలు పగలడం, నల్లగా మారడం వంటి సమస్యలు ఉండవు.















# మీ పిల్లలు తినేప్పుడు ఫోన్ చూస్తున్నారా..?

ఈ రోజుల్లో పిల్లలకు ఫోన్ చూస్తూ తినడం అలవాటైపోయింది. అయితే, ఈ అలవాటు వారి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ రోజుల్లో స్మార్ట్‌ఫోన్ నిత్యావసర వస్తువుగా మారింది. ప్రతి ఒక్కరూ స్మార్ట్‌ఫోన్‌ను ఉపయోగిస్తున్నారు. పిసి పిల్లల్లోనూ ఫోన్ వాడకం వ్యసనంగా మారుతోంది. చాలా మంది అమ్మలు.. పిల్లలకు ఫోన్ చూపిస్తూ అన్నం తినిపిస్తూ ఉంటారు. భోజనం తినడానికి కొంచెం మారం చేసినా.. ఫోన్ పిల్లల ముందు పెట్టేస్తుం టారు అమ్మలు. ఒక అధ్యయనం ప్రకారం, 2 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో 90 శాతం మంది మొబైల్ ఫోన్‌లను చూస్తూ ఆహారం తింటున్నారని తేలింది. పిల్లల కడుపు నిండుతుందని అనుకుంటున్నారు కానీ.. ఫోన్ చూసి ఆహారం తినడం వల్ల అనేక దుష్ప్రభావాలు ఎదురవుతాయని నిపుణులు చెబుతున్నారు. ఈ పద్ధతి క్రమంగా పిల్లలకు అలవాటుగా మారి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పాడుచేస్తుంది. ఫుడ్ టేస్ట్ చూడలేరు.. పిల్లలు మొబైల్ చూస్తూ తింటే.. అతను ఎంత తింటున్నాడో అతనికి తెలియదు. వారి ప్లేట్‌లో ఏ ఫుడ్ ఉందో కూడా చూడరు. అటువంటి పరిస్థితిలో, ఒకరు అవసరానికి మించి తింటారు, ఇది ఊబకాయం ముప్పును పెంచుతుంది. మొబైల్ చూస్తూ ఆహారం తినడం వల్ల, పిల్లలు ఆహారాన్ని రుచి చూడటం మరచిపోతారు. తిండి బాగుందో లేదో అతనికి అర్థం కాదు. పిల్లవాడు మొబైల్ చూస్తూ తింటాడు, ఎప్పుడు ఆహారం తిన్నాడో కూడా అతనికి గుర్తిండదు. ఆహారం ఆలస్యంగా జీర్ణమవుతుంది.. భోజనం చేస్తూ ఫోన్ చూడటం వల్ల జీవక్రియ రేటు తగ్గుతుంది. దీని వల్ల ఆహారం ఆలస్యంగా జీర్ణమవుతుంది, కొవ్వును కాల్చే ప్రక్రియ కూడా మందగిస్తుంది. మీ చిన్నారి ఫోన్ చూస్తూ తింటుంటే, ఫిజికల్‌గా యాక్టివ్‌గా లేకపోతే.. అతని జీవక్రియ మందగించే అవకాశం ఉంది.

తల్లి-పిల్లల బంధంపై ప్రతికూల ప్రభావం పడుతుంది.. పిల్లలు స్మార్ట్‌ఫోన్‌కు ఎడిక్ట్ అయితే.. తల్లిదండ్రులతో అతని బాండింగ్‌పా ఎఫెక్ట్ పడుతుంది. పిల్లలు స్మార్ట్ ఫోన్ చూస్తూ తింటుంటే.. వాళ్లు అన్నం తినిపిస్తున్న అమ్మ వంక కూడా చూడడు. ఈ అలవాటు తల్లీ, బిడ్డ బంధంపై చెడు ప్రబావం చూపుతుంది. అంతేకాదు.. పిల్లల మెదడుకు కూడా హానికరం చేస్తుంది. కళ్లకు హాని చేస్తుంది.. పిల్లలు స్మార్ట్‌ఫోన్ చూస్తూ ఉంటే.. వారి కళ్లు కూడా బలహీనపడతాయి. మహమ్మారి తర్వాత పిల్లల్లో మయోపియా పెరగడానికి ఈ అలవాటు కూడా ఒక కారణం. ఇలా మానిపించండి.. పిల్లలు తమ తల్లిదండ్రులను చూసి అన్నీ నేర్చుకుంటారు. మీరు భోజన సమయంలో స్మార్ట్‌ఫోన్, లాఫ్‌టాప్‌కు చూడకూడదని గుర్తుంచుకోండి. పిల్లలకు ఫోన్ చూస్తూ తినే అలవాటు ఉంటే, వాళ్లకు ఫుల్ ఆకలిగా ఉన్నప్పుడే భోజనం పెట్టండి. మీ బిడ్డ ఆకలితో ఉన్నప్పుడు, అతను అల్లరి చేయండు,మొబైల్ గురించి ఆలోచించడు. కేవలం భోజనంపైనే ధ్యాస పెడతారు. మొబైల్ లేకుండా ఐదు నిమిషాల పాటు వారికి ఆహారం పెట్టడానికి ప్రయత్నించండి. అతను సరిగ్గా తింటే, ఈ సమయాన్ని పెంచవచ్చు. మీ పిల్లలకు భోజనం పెట్టేప్పుడు.. వాళ్లతో మాట్లాడుతూ ఉండండి. ఫుడ్ టేస్ట్, రంగు గురించి అడగండి. నవ్వుతూ, జోకులేస్తూ, సరదాగా గడిపితే మొబైల్ ఫోన్ చూపించి పిల్లలకు తిండి పెట్టాల్సిన అవసరం ఉండదు.

# రోజుకు 6 గంటలు కూర్చునే ఉంటున్నారా..








శారీరక శ్రమ లేకపోతే.. అనేక ఆరోగ్య సమస్యల ముప్పు పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ రోజుల్లో డెస్క్ జాబ్ చేసేవారి సంఖ్య ఎక్కువైంది. కంప్యూటర్, లాప్‌టాప్‌ల ముందే గంటల కొద్దీ సమయం గడుపుతున్నారు. ఆఫీస్ పని పూర్తైన తర్వాత కూడా.. టీవీ, ఫోన్లు చూస్తూ టైమ్‌పాస్ చేసేస్తుంటారు. ఫలితంగా చాలామంది రోజంతా ఇంట్లో ఎలాంటి శారీరక శ్రమ లేకుండా గడుపుతున్నారు. ఇంట్లో ఉండేవారు కూడా బద్ధకం కారణంగా సోఫాలకు, బెడ్‌లకే అతుక్కుపోయి ఉంటున్నారు. రోజూ పగిటి పూట ఆరు గంటలు, అంతకంటే ఎక్కువ సమయం కూర్చునే ఉండటం లేదా పడుకుని ఉండేవారు, శారీరశ్రమ లేనివారు.. నిశ్చల జీవనశైలి ఫాలో అవుతున్నట్లు అర్థం అని నిపుణులు చెబుతున్నారు. శారీరక శ్రమ లేకపోతే అనేక ఆరోగ్య సమస్యలకు ఆహ్వానం పలికినట్లే అని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల తెలియకుండానే మన శరీరానికి బద్ధకం అలవాటవుతుంది. నిశ్చల జీవనశైలి కారణంగా.. అనేక ఆరోగ్య సమస్యల ముప్పు పెరుగుతుంది, మానసిక స్థితిపై కూడా ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. నిశ్చల జీవనశైలి కారణంగా ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయో ఈ స్టోరీలో చూద్దాం. గుండె జబ్బులు ముప్పు పెరుగుతుంది.. తగినంత శారీరక శ్రమ లేకపోతే.. గుండె జబ్బుల ముప్పు పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిశ్చలజీవనశైలి కారణంగా కార్డియోమయోపతి సమస్య వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. కార్డియోమయో పతి వల్ల గుండెకు ఆక్సిజన్-రిచ్ బ్లడ్ పంపింగ్ తగ్గుతుంది. శారీరక శ్రమ లేకపోతే.. శరీరంలో కొవ్వు, చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. చెడు కొలెస్ట్రాల్ గుండె సమస్యలు, హార్ట్ ఎటాక్ ప్రమాదాన్ని పెంచుతుంది. ఉబకాయం.. తగినంత శారీరక శ్రమ లేకపోతే.. శరీరంలో క్యాలరీ బర్న్ తగ్గుతుంది. నిశ్చల జీవనశైలి కారణంగా.. శరీరంలో కొవ్వు పేరుకుపోతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడానికి, పెద్దలు, యుక్తవయస్కులు వారానికి కనీసం రెండున్నర గంటలు శారీరక శ్రమలో పాల్గొనాలని నిపుణులు సూచిస్తున్నారు. నిశ్చల జీవనశైలి అధిక బరువు, ఊబకాయానికి దారితీయవచ్చని తాజా అధ్యయనం పేర్కొంది. మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది.. వ్యాయామం చేసినప్పుడు.. మెదడు సెరోటోనిన్ వంటి న్యూరోట్రాన్స్మిటర్ల విడుదలను ప్రేరేపిస్తుంది. సెరోటోనిన్ మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది, ఒత్తిడిని తగ్గిస్తుంది. నిశ్చల జీవన శైలి ఫాలో అయ్యేవారిలో.. సెరొటోనిన్ విడుదల తక్కువగా ఉంటుంది. చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుంది.. తగినంత శారీరక శ్రమలేకపోతే.. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. చెడు కొలెస్ట్రాల్ లెవల్స్ ఎక్కువైతే.. ధమనులలో పేరుకుపోతుంది, ఫలకం ఏర్పడుతుంది, రక్త నాళాలు సంకుచితం అవుతాయి. ఈ సంకుచితం.. రక్త ప్రవాహాన్ని పరిమితం చేస్తుంది, అధిక చెడు కొలెస్ట్రాల్ స్థాయిల కారణంగా.. గుండె రక్తనాళాల్లో పూడికలు ఏర్పడే ముప్పు ఎక్కువవుతుంది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగితే.. గుండె సమస్యలు, స్ట్రోక్, హార్‌ఎటాక్, హైపర్‌టెన్షన్ వంటి తీవ్ర సమస్యల ముప్పు పెంచుతుంది. టైప్-2 డయాబెటిస్ ముప్పు పెరుగుతుంది.. ఫిజికల్‌గా యాక్టివ్‌గా లేకపోతే.. శరీరం ఇన్సులిన్‌కు తక్కువగా స్పందిస్తుంది. దీంతో టైప్2 డయాబెటిస్ వచ్చే ముప్పు పెరుగుతుంది. పిల్లలతోపాటు పెద్దలూ రోజూ అరగంటైనా వ్యాయామం, శారీరక శ్రమ, యోగా చేస్తే ఎన్నో అనారోగ్యాల నుంచి రక్షణ పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.



# విటమిన్ డి లోపం ఉందా.. ఇలా చేయండి..



విటమిన్ డి లోపం అనేది నేడు చాలా మంది ఎదుర్కొంటున్న ముఖ్య సమస్య. దీనిని తగ్గించుకునేందుకు ట్యాబ్లెట్స్ వేసుకుంటారు. అలా కాకుండా కొన్ని జాగ్రత్తలు కూడా తీసుకోవచ్చు. అవేంటో చూద్దాం.

విటమిన్ డి లోపం ఉందా.. ఇలా చేయండి..

విటమిన్ డి లోపం.. మిగతా సమయాల్లో కంటే చలికాలంలో ఎక్కువగా ఈ సమస్య వస్తుంది. దీని వల్ల చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. దీంతో ఇమ్యూనిటీ తగ్గడం, ఎముకల సమస్యలు చర్మ, జుట్టు సమస్యల వంటివి వస్తాయి. ఇలాంటివన్నీ దూరమవ్వాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అవేంటో తెలుసుకోండి.

విటమిన్ డి.. విటమిన్ డి అనేది సహజంగానే అందుతుంది. కొన్ని కారణాలతో దీనిని తగిన విధంగా అందకపోతే విటమిన్ డి లోపం సమస్య వస్తుంది. దీని నుంచి బయట పడాలంటే మందులు వాడొచ్చు. అది డాక్టర్ సలహాతోనే తీసుకోవాలి. వీటితో పాటు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. సాధారణంగా మనం మధ్యాహ్నం, రాత్రి సమయంలో ఫ్యాటీ ఫుడ్స్ తింటాం. కాబట్టి, సరైన టైమ్‌కి తినేలా చూసుకోండి. కొవ్వు పదార్థాలు తినకపోతే ఓ చెంచా నెయ్యి తినొచ్చు. విటమిన్ డి ట్యాబ్లెట్స్ తీసుకుంటే నెయ్యి తర్వాతే తీసుకోవాలి. నెయ్యి గుడ్ ఫ్యాట్స్. అందుకే నెయ్యి తర్వాత విటమిన్ డి ట్యాబ్లెట్స్ తీసుకోవాలి.

విటమిన్ డి ఓ ముఖ్యమైన కొవ్వు. మీరు ఎక్కువ బెనిఫిట్స్ పొందాలనుకుంటే కొవ్వు పదార్థాలు తినడం, తిన్న వెంటనే ఫ్యాటీ ఫుడ్స్ తింటే బెనిఫిట్స్ అందుతాయి. ఉదయం, సాయంత్రం ఎప్పుడైనా తినొచ్చు. ఫ్యాటీ ఫుడ్స్ మాత్రం తీసుకోవాలి.

డాక్టర్ సలహా.. ఎప్పుడైనా సరే విటమిన్ డి ట్యాబ్లెట్స్ డాక్టర్ సలహా తర్వాతే తీసుకోవాలి. అది కూడా వారు రక్త పరీక్ష చేశాకే ఇస్తారు. అలానే తీసుకోవాలి. ఎందుకంటే చాలా మందికి వేర్వేరు డొసేజెస్ ఉంటాయి. అందుకే అలానే తీసుకోవాలి. సాధ్యమైనంత వరకూ సహజ మార్గాల ద్వారా దీన్ని తీసుకోవచ్చు. వీటితో పాటు.. రోజుకి 10 నిమిషాల పాటు సూర్యరశ్మిలో ఉండాలి. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ సూర్యరశ్మికి ఉంటే విటమిన్ డి స్థాయిలు పెరుగుతాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. కొన్ని రోజులు రెగ్యులర్‌గా ట్యాబ్లెట్స్ తీసుకుంటే సమస్య తగ్గుతుంది. తర్వాత కొన్ని రోజులు మళ్ళీ సమస్య వస్తుంది. కాబట్టి, రెగ్యులర్‌గా విటమిన్ డి స్థాయిని రెగ్యులర్‌గా చెక్ చేయాలి.

# అల్లు అర్జున్‌తో పవన్..



టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్ ఇంట విషాదం నెలకొన్న సంగతి తెలిసిందే. ఆయన నాన్నమ్మ, నిర్మాత అల్లు అరవింద్ తల్లి, దివంగత హాస్య నటుడు అల్లు రామలింగయ్య సతీమణి కనకరత్నమ్మ (94) నిన్న కన్నుమూశారు. పలువురు సినీ ప్రముఖులు ఆమె పార్థివదేహానికి నివాళులు అర్పించారు. మెగా ఫ్యామిలీలో అందరూ అల్లు నివాసానికి వెళ్లి ఆమెకు శ్రద్ధాంజలి ఘటించారు. అయితే వారితో పవన్ కళ్యాణ్, నాగబాబు కనిపించకపోవడం చర్చనీయాంశమైంది.

అల్లు కనకరత్నమ్మ కన్నుమూశారనే వార్త తెలియగానే చిరంజీవి, తన సతీమణి సురేఖతో కలిసి ఉదయాన్నే అల్లు నివాసానికి చేరుకున్నారు. అమ్మమ్మ చివరి చూపు కోసం రామ్ చరణ్ ‘పెద్ది’ షూటింగ్ ఆపేసి హుటాహుటిన మైసూర్ నుంచి హైదరాబాద్ కి వచ్చారు. సాయి ధరమ్ తేజ్, వరుణ్ తేజ్, వైష్ణవ్ తేజ్ వంటి మెగా హీరోలు కూడా అల్లు అర్జున్ నాన్నమ్మకి నివాళులు అర్పించారు. కానీ పవన్ కళ్యాణ్, నాగబాబు మాత్రం సోషల్ మీడియా వేదికగా ఆమెకు సంతాపం వ్యక్తం చేశారు. అయితే పవన్ కళ్యాణ్ నిన్ననే అల్లు కుటుంబాన్ని పరామర్శించారనే విషయం కాస్త ఆలస్యంగా బయటకు వచ్చింది. పవన్ కళ్యాణ్ ఆదివారం అర్ధరాత్రి అల్లు నివాసానికి వచ్చి అల్లు అర్జున్, అల్లు అరవింద్ లను పరామర్శించారు. వైజాగ్ లో నిర్వహించిన ‘సేనతో సేనాని’ కార్యక్రమం ముగిసిన వెంటనే పవన్ హైదరాబాద్ వచ్చి, నేరుగా బన్నీ నివాసానికి వెళ్లారు. అల్లు కనకరత్నమ్మ మృతికి తన సంతాపాన్ని ప్రకటించారు. బన్నీ, అల్లు అరవింద్ పక్కనే కూర్చొని వారిని ఓదార్చారు. కాసేపు మాట్లాడిన తర్వాత అక్కడి నుంచి వెళ్లిపోయారు. అల్లు అర్జున్ ఇంటికి పవన్ కళ్యాణ్ వెళ్లిన వీడియోలు ప్రస్తుతం, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. బన్నీ, అల్లు అరవింద్ లతో జన సేనాని కలిసి ఉన్న ఫోటోలు కూడా నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. గత కొంతకాలంగా మెగా, అల్లు ఫ్యామిలీల మధ్య విబేధాలు వచ్చాయనే రూమర్స్ వినిపిస్తున్న వేళ.. వీరంతా ఒకచోట కలుసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. మరణం మన నుంచి మనుషుల్ని దూరం చేస్తుందని అంటారు.. అదే మరణం దూరమైన మనుషుల్ని దగ్గర చేస్తుంది అనడానికి ఈ ఫోటోనే సాక్ష్యం అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

# కాంచన 4’లో రష్మిక.. లారెన్స్ పెద్ద ప్లానింగే



శాండల్‌వుడ్‌లో కెరీర్ స్టార్ట్ చేసి టాలీవుడ్ మీదుగా బాలీవుడ్‌లో పాగా వేసింది కన్నడ బ్యూటీ రష్మిక మందానా . ఇటీవల యానిమల్, పుష్ప 2, ఛావా, కుబేర చిత్రాలతో బ్లాక్‌బస్టర్ హిట్లు అందుకుంది. వచ్చే దీపావళికి ‘థామా’ చిత్రంతో ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమవుతోంది. ఆయుష్మాన్ ఖురానా హీరోగా తెరకెక్కిన ఈ హారర్ లవ్‌స్టోరీ అక్టోబర్ 21న రిలీజ్ అవుతోంది. ఇటీవలే ఇందులో తడక అనే పాత్రలో నటిస్తోన్న రష్మిక ఫస్ట్ లుక్‌ని మేకర్స్ రిలీజ్ చేయగా ఆడియన్స్‌ని ఆకట్టుకుంది. రష్మిక మరో చిత్రం ‘మైసా’లో యోధురాలిగా నటిస్తోంది. ఇందులో రక్తంతో తడిసిన మొహంతో కత్తి పట్టుకుని యాక్షన్ అవతార్‌లో కనిపిస్తోంది. ప్రస్తుతం రష్మిక నటించిన తెలుగు సినిమా ‘ది గర్ల్ ఫ్రెండ్’ కూడా విడుదలకు సిద్ధంగానే ఉంది.

తాజాగా రష్మిక మందానా మరో హారర్ మూవీలో నటించనున్నట్లు తెలుస్తోంది. రాఘవ లారెన్స్ హీరోగా నటిస్తూ తానే స్వయంగా దర్శకత్వం వహిస్తోన్న ‘కాంచన’ సినిమా ఎం పెద్ద హిట్ అయిందో తెలిసిందే. ఫస్ట్ మూవీ ‘ముని’లో లారెన్స్ సరసన వేదిక నటించగా , సెకండ్ మూవీ ‘కాంచన’లో లక్ష్మీరాయ్ అందాలు ఆరబోసింది. ఈ మూవీలో సీనియర్ నటుడు శరత్‌కుమార్ హిజ్రాగా నటించడం విశేషం. ఆ తర్వాత లారెన్స్, నిత్యా మీనన్, తాప్సి కలిసి కాంచన 2(తెలుగులో ‘గంగ’)లో నటించారు. ఆ తర్వాత 2019లో ‘కాంచన 3’తో మరో హిట్ అందుకున్నాడు లారెన్స్. ఈ మూవీలో వేదిక, ఓవియా, నిక్కీ తంబోలి, రష్యా నటి రి జావి అలెగ్జాండ్రా కీలక పాత్రల్లో నటించగా లారెన్స్ ద్విపాత్రాభినయం చేశాడు. ప్రస్తుతం రాఘవ లారెన్స్ తన తమ్ముడు ఎల్విన్‌తో కలిసి ‘బుల్లెట్టు బండి’ అనే మూవీలో నటిస్తున్నాడు. మిస్టరీ, క్రైమ్, యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రానికి తమిళ చిత్రం డైరీ ఫేం దర్శకుడు ఇన్నాసి పాండియన్ దర్శకత్వం వహిస్తున్నారు.

‘కాంచన’ సిరీస్ సినిమాలతో ప్రేక్షకుల్ని మెప్పించిన రాఘవ లారెన్స్.. ప్రస్తుతం ‘ కాంచన 4 ’ మూవీ తీసే పనిలో ఉన్నారు. ఇందులోనూ ఆయనే హీరో కాగా.. పూజా హెగ్డే, నోరా ఫతేహి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. అయితే ఈ చిత్రంలో రష్మిక మందానా కూడా ప్రత్యేక పాత్రలో నటిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై చర్చలు కూడా పూర్తయినట్లు తెలుస్తోంది. ‘కాంచన’ సిరీస్ చిత్రాలకు సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. తన చిత్రాలతో లారెన్స్ ఎంతగా భయపెడతాడో.. హీరోయిన్ల గ్లామర్‌పై అంతకుమించి ఫోకస్ పెడతాడు. ‘కాంచన 4’లో రష్మికని ఏ మేరకు వినియోగించుకుంటాడోనని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# ఇంకెన్ని సర్‌ప్రైజ్‌లు ఉన్నాయ్రా బాబూ



సూపర్‌స్టార్ రజినీకాంత్ ఇటీవల ‘కూలీ’తో ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై లోకేష్ కనగరాజ్ డైరెక్షన్లో వచ్చిన ఈ మూవీ మిక్స్‌డ్ టాక్ తెచ్చుకున్నా కలెక్షన్లు ఫర్వాలేదనిపించింది. రూ.500 కోట్లకు పైగా కలెక్షన్లతో రజినీ స్టామినా ఏంటో నిరూపించింది. రజినీకాంత్ ప్రస్తుతం నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో ‘జైలర్ 2’లో నటిస్తున్నారు. అంతేకాకుండా ‘కల్కి 2898ఏడీ’ డైరెక్టర్ నాగ్ అశ్విన్‌తో మరో సినిమా చేయనున్నారని ఇటీవల వార్తలొచ్చాయి. అయితే రజినీకాంత్ ఫోకస్ అంతా ఇప్పుడు ‘జైలర్ 2’ మీదే ఉంది. గతంలో వచ్చిన ‘జైలర్’ మూవీకి సీక్వెల్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో మోహన్‌లాల్, శివ రాజ్‌కుమార్‌లతో పాటు నందమూరి బాలకృష్ణ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఏపీకి చెందిన పవర్‌ఫుల్ పోలీస్‌గా 10 నిమిషాల పాటు బాలయ్య కనిపించనున్నారట. ఇందుకోసం ఆయన ఏకంగా రూ.22 కోట్ల రెమ్యునరేషన్ తీసుకుంటున్నట్లు వార్తలొచ్చాయి. ‘జైలర్ 2’పై తలైవా ఫ్యాన్స్ భారీ హైప్‌తో ఉన్నారు. ఇందులో వచ్చే ట్విస్టులు, క్యామి యో రోల్స్ గురించ వచ్చే వార్తల గురించి ఆసక్తి కనబరు స్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి ఓ ఆసక్తికరమైన న్యూస్ చక్కర్లు కొడుతోంది. ఈ మూవీలో బాలీవుడ్ నటి విద్యాబాలన్ కీలక పాత్రలో నటిస్తోందట. దీనిపై మేకర్స్ నుంచి ఎలాంటి అప్‌డేట్ లేకపోయినా న్యూస్ మాత్రం సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ఆమె ఎలాంటి పాత్రలో నటించబోతుంది అన్నది ఆసక్తికరంగా మారింది. ఈ న్యూస్ విన్న రజినీ ఫ్యాన్స్ నెల్సన్ దిలీప్‌కుమార్ ఏదో గట్టిగానే ప్లాన్ చేశాడని అంటున్నారు. గతంలో వచ్చిన ‘జైలర్’ మూవీకి ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టిన సంగతి తెలిసిందే. సుమారు రూ.600 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టిన ఈ చిత్రం కోలీవుడ్‌లో హయ్యస్ట్ గ్రాసర్స్‌లో ఒకటిగా నిలిచింది. దీంతో ఈ చిత్రానికి సీక్వెల్ ఎప్పుడెప్పుడు వస్తుందా అని రజినీ ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ చిత్రానికి సంబంధించి వచ్చే అప్‌డేట్స్ ఆకట్టుకుంటున్నాయి.

రజినీకాంత్ సూపర్‌క్రేజ్, నెల్సన్ దిలీప్ కుమార్ టేకింగ్, అనిరుధ్ మ్యూజిక్, కోలీవుడ్, బాలీవుడ్ స్టార్ల క్యామియోలతో ఈ మూవీ స్థాయి ఎక్కడికో వెళ్లిపోయేలా కనిపిస్తోంది. అయితే ‘జైలర్’ మాదిరిగానే సీక్వెల్‌తోనూ నెల్సన్ మ్యాజిక్ రిపీట్ చేస్తాడా.. అంచనాల్ని అందుకోగలడా అన్నది చూడాలి.




# డైలాగ్ కింగ్ సినీ ప్రస్థానానికి 50 ఏళ్లు.. శ్రీవారిని దర్శించుకున్న సాయికుమార్ ఫ్యామిలీ

డైలాగ్ కింగ్ సాయి కుమార్ ఈ ఏడాదితో ఇండస్ట్రీలో 50 ఏళ్ల సినీ ప్రయాణం పూర్తి చేసుకోనున్నారు. 1975 లో ‘దేవుడు చేసిన పెళ్లి’ సినిమాతో బాలనటుడిగా తెరం గేట్రం చేసిన ఆయన, గత ఐదు దశాబ్దాలుగా ప్రేక్షకుల ను అలరిస్తున్నారు. ఈ నేపథ్యంలో సాయి కుమార్ తన కుమారుడు ఆది, కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో స్వామి వారిని దర్శించుకు న్నారు. తితిదే అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనా యకుల మండ పంలో సాయి కుమార్ ఫ్యామిలీకి పండితులు శీర్వచ నం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

# బాలయ్యని చూస్తే కొట్టాలనిపిస్తుంది





గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఈ ఏడాది సంక్రాంతికి ‘డాకు మహారాజ్’తో హిట్ అందుకున్న ఆయన ప్రస్తుతం బోయపాటి శ్రీను డైరెక్షన్లో ‘అఖండ 2’లో నటిస్తున్నారు. సెప్టెంబర్ 25న రిలీజ్ కావాల్సిన ఈ సినిమాని వాయిదా వేస్తున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. అయితే మళ్లీ ఎప్పుడు రిలీజ్ చేసేది వెల్లడించలేదు. దీని తర్వాత ఆయన గోపీచంద్ మలినేనితో, క్రిష్ జాగర్లమూడితో సినిమాలు చేయనున్నారు. ఈ వయసులో కుర్రాళ్ల కంటే వేగంగా సినిమాలు తీస్తోన్న బాలయ్య ఎనర్జీని చూసేస్తే ముచ్చటేస్తుంటుంది. నందమూరి బాలకృష్ణ 50 ఏళ్ల సినీ ప్రస్థానం పూర్తిచేసుకున్న సందర్భంగా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆయన్ని ఘనంగా సత్కరించింది. శనివారం హైదరాబాద్‌లో జరిగిన ఈ వేడుకకు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఇటీవల కాలంలో తన బీజీఎంతో బాలయ్య సినిమాలకు ప్రాణం పోస్తున్న తమన్ ఈ కార్యక్రమంలో చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.‘బాలకృష్ణ గారిని చూస్తే నాకు మాటలు రావు. ఆయన్ని ఏదైనా తీసుకుని కొట్టాలనిపిస్తుంది. బాలయ్య సినిమాలంటే మీకు అంత ఎనర్జీ ఎక్కడి నుంచి వస్తుందని చాలామంది నన్ను అడుగుతుంటారు. ఆ విషయం నాక్కూడా తెలియదు. ఆయన సినిమాలకి మ్యూజిక్ చేస్తున్నప్పుడు నా చేతుల్లో కొత్తగా కత్తులు, కర్రలు వచ్చేస్తాయి. అలా ఎందుకు జరుగుతుందో డాక్టర్స్ నా డీఎన్ఏని టెస్ట్ చేయాలి’ అని సరదాగా అన్నారు తమన్. ‘అఖండ 2’ గురించి మాట్లాడుతూ.. ఆ సినిమాతో బాలయ్య బాబు అన్ని రికార్డులు తిరగరాస్తారు. ‘అఖండ’ కంటే ఎన్నోరెట్లు అద్భుతంగా ఉంటుంది. ఈరోజు బాలయ్య బుక్ రికార్డులు చూస్తున్నారు. త్వరలో రాబోయే ‘అఖండ 2’తో ఇండస్ట్రీలో సరికొత్త రికార్డులు చూస్తారు’ అంటూ హైప్ పెంచేశారు తమన్. చాలామంది తన కెరీర్‌ని ‘అఖండ’ బిఫోర్, ఆఫ్టర్ అని అంటున్నారని, తనకి ఇంత పేరు రావడానికి బాలయ్యే కారణమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బాలకృష్ణ మాట్లాడుతూ... ఎన్ని సినిమాలు చేశామన్నది తప్ప రికార్డుల గురించి నేను పట్టించుకోను. ఎప్పుడూ నాన్నగారి స్ఫూర్తితోనే ఆయన దారిలో వెళ్తుంటా. ఏపీలో ఫిల్మ్ ఇండస్ట్రీని డెవలప్ చేయాల్సిన అవసరం ఉంది. అక్కడ అద్భుతమైన లొకేషన్లు ఉన్నాయి. కళకి ప్రాంతం, భాషా అన్న భేదం లేదు. తెలుగు సినిమా ఆస్కార్ రేంజ్‌కి వెళ్లింది. తెలుగు వారి సత్తా ఏంటో సినిమాల ద్వారా ప్రపంచానికి చాటగలుగుతున్నాం. ఇది తెలుగువారిగా మనమంతా గర్వించాల్సిన సమయం’ అని అన్నారు.




# తను లేకపోతే ‘కలాం’ బయోపిక్ లేదు



భారత మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త ఏపీజే అబ్దుల్ కలాం బయోపిక్ కోసం సినీ ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాకు బాలీవుడ్ డైరెక్టర్ ఓం రౌత్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆదిపురుష్ తర్వాత విరామం తీసుకున్న ఆయన, ఈసారి తన శ్రద్ధను మొత్తం ఈ ప్రాజెక్ట్‌పైనే కేంద్రీకరించారు. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఓం రౌత్, కలాం పాత్రలో నటిస్తున్న హీరో ధనుష్ గురించి ప్రశంసలు కురిపించారు. “ధనుష్ తప్ప ఈ పాత్రను ఎవరూ న్యాయంగా చేయలేరు. ప్రతి సన్నివేశంలో కలాం గారే కనిపిస్తారు” అని తెలిపారు. ఈ బయోపిక్‌లో కమర్షియల్ టచ్‌తో పాటు కలాం గారి జీవితం, స్ఫూర్తిదాయక క్షణాలను చూపించనున్నట్టు ఓం రౌత్ వెల్లడించారు. మొత్తానికి గత చేదు అనుభవాలను నుంచి తేరుకున్న ఓం రౌత్ ఎట్టకేలకు తన నెక్స్ట్ ప్రాజెక్టుని లైన్లో పెట్టాడు. మాజీ రాష్ట్రపతి, భారతరత్నం ఏపీజే అబ్దుల్ కలాం బయోపిక్ తీయనున్నట్లు ప్రకటించి అందరితో ఔరా అనిపించాడు.‘కలాం’ అనే టైటిల్‌తో తీయబోయే ఈ చిత్రంలో కలాం పాత్రలో కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటిస్తున్నాడు. ఈ చిత్రానికి సంబంధించి 78వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో రిలీజ్ చేసిన పోస్టర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో పాల్గొన్న ఓం రౌత్ ‘కలాం’ విశేషాలను పంచుకుంటూ హీరో ధనుష్‌పై ప్రశంసలు కురిపించాడు. ‘ధనుష్ వర్సటైల్ యాక్టర్. ‘కలాం’ మూవీకి ఆయన తప్ప మరెవరూ న్యాయం చేయలేరు. కలాం పాత్రలో ఆయన ఒదిగిపోయారు. ప్రతి సీన్‌లోనూ కలాంని గుర్తుకుతెస్తారు. నటనపై ఆయనకున్న అభిమానం అలాంటిది. కలాం బయోపిక్‌లో నటించడానికి ధనుస్ ఒప్పుకోవడం నా అదృష్టం. తనతో వర్క్ మొదలుపెట్టడం కోసం ఎంతో ఇంట్రస్ట్‌గా ఎదురుచూస్తు న్నా. కలాంని అభిమానించే ప్రతి ఒక్కరికీ నచ్చేలా, ప్రత్యేకమైన అనుభూతిని పంచేలా ఉంటుందని కచ్చితంగా చెప్పగలను’ అని ఓం రౌత్ చెప్పుకొచ్చాడు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer’s, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,